RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్
సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

ప్రచురణ-హైదరాబాద్,వరంగల్ , రంగారెడ్డి ఎడిటర్: బాదావత్ బాలాజి సంపుటి :03 సంచిక :362 బుధవారం 25 మార్చి 2026 పేజీలు -8 వెల రూ 5-00

## గుదిబండలా బీఆర్ఎస్ అప్పులు

### అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చకు భట్టి సమాధానం

**హైదరాబాద్, మార్చి 24 :** రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బీఆర్ఎస్.. అప్పుల భారాన్ని మోపి పోయిందని, ఇప్పుడా అప్పులను తాము చెల్లించాల్సి వస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అప్పులను తిరిగి చెల్లిస్తూ తాము ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి పనులు చేపడుతూ, పథకాలు అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. దీనిని చూసి ఓర్వలేక బడ్జెట్ కాపీలను చింపి, చెవుల్లో పెట్టుకుని, సభ నుంచి వాకౌట్ చేసి వెళ్లిపోవడం ద్వారా ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని అవమానించారని ధ్వజమెత్తారు. 2026-27 బడ్జెట్‌పై శాసనసభలో జరిగిన చర్చకు భట్టి సమాధానమిచ్చారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా అన్ని పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రాజీవ్ యువ వికాసం పథకాలకు నిధులను కేటాయించామన్నారు. "2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ వాళ్లు పరిపాలించారు. 2014-15లో అసలు, వడ్డీ కింద రూ.7,254 కోట్ల చెల్లింపులు ఉండేవి. కానీ ఇప్పుడా చెల్లింపులు రూ.66,545 కోట్లకు చేరాయి. ఇలా రాష్ట్రంపై మోయలేనంత భారాన్ని మోపిపోయారు. ఈ అప్పులను రాష్ట్ర ప్రయోజనాల కోసం ఖర్చు పెట్టారా అంటే... కాళేశ్వరానికి పెట్టారు. అది ఏమైందో అందరూ చూశారు. తెచ్చిన అప్పులు రాష్ట్రానికి గుదిబండలా తయారయ్యాయి.

రిపోర్టర్లు కావలెను
అక్షర సవాల్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న 'అక్షర సవాల్' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో రిపోర్టర్లు కావాలి.
జిల్లాల వారిగా అనుభవజ్ఞులైన అడ్వర్టైజింగ్ మేనేజర్లు, ఆఫీసర్లు కావలెను
ఇంకెందుకు ఆలస్యం...
9347332442 నంబర్‌కు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



## భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత..

**న్యూఢిల్లీ మార్చి 24:** పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఆయా దేశాల్లో చిక్కుకున్న మనవారిని సురక్షితంగా తీసుకువచ్చామని తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులపై ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ, పశ్చిమాసియా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని అన్నారు. అక్కడ యుద్ధం జరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక సమస్యలు వస్తున్నాయని, ఇంధన సంక్షోభానికి దారితీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. మన దేశంలో ముడి చమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం మనకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని తెలిపారు. మరోవైపు, హర్మూజ్ జలసంధి మీదుగా భారత చమురు నౌకలు వస్తున్నాయని - మిగతా5లో

## భారీగా పెరగనున్న అసెంబ్లీ స్థానాలు

### ఏపీలో 263, తెలంగాణలో 179...

**న్యూఢిల్లీ, మార్చి 24:** దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాలతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ సీట్లను 50 శాతం మేర పెంచాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు మోదీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ ప్రతిపాదన కనుక అమలైతే, లోక్‌సభ స్థానాల సంఖ్య 543 నుండి 816కి పెరుగుతుంది. దేశంలోని మొత్తం అసెంబ్లీ స్థానాలు 4,123 నుండి 6,185కి పెరుగుతాయి. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), మహిళా రిజర్వేషన్ల అమలును వేగవంతం చేసేందుకు వీలుగా సంబంధిత చట్టాలకు సవరణలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఆ దిశగా కసరత్తు చేసి, కేంద్రం అడుగులు సైతం వేస్తోంది. కేంద్రం నిర్ణయంతో తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రాతినిధ్యం భారీగా పెరగనుంది. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి, తెలంగాణలో 17 స్థానాలు 26కి పెరుగుతాయి. ఏపీలో అసెంబ్లీ స్థానాలు 175 నుంచి 263, తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 119 నుండి 179కి చేరే అవకాశం ఉంది. ఈ అంశంపై ఇప్పటికే ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో పాటు విపక్షాలతోనూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా




నేతృత్వంలో ప్రాథమిక చర్చలు జరిగాయి. 2027 మార్చి నాటికి జనగణన పూర్తి చేసి, ఆ లెక్కల ఆధారంగానే 2029 ఎన్నికల నాటికి ఈ కొత్త సీట్ల పెంపును అమలు చేయాలని మోదీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు చేపడితే ఉత్తరాది, దక్షిణ రాష్ట్రాల మధ్య రాజకీయ ప్రాతినిధ్యంలో వ్యత్యాసం వస్తుందన్న ఆందోళన కొనసాగుతోంది. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న కేంద్రం, అన్ని రాష్ట్రాల్లో - మిగతా5లో

## ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్

**: మంత్రి పొన్నం**



**హైదరాబాద్, మార్చి 24:** హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను సైతం తీసుకుని వస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్ చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది.

## తెలంగాణ కేబినెట్‌లో ఒకరిద్దరు మంత్రులు ఔట్..

### మంత్రివర్గంలోకి కొత్త నేతలు.. హైకమాండ్ బిగ్ ప్లాన్!



**హైదరాబాద్, మార్చి 24:** తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ సిద్ధమైంది. ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో ఒకరిద్దరికి కేబినెట్ నుంచి ఉద్వాసన పలకనున్నారు. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పించనున్నట్లు తెలుస్తోంది. అయితే సామాజిక వర్గ సమీకరణాలను పరిగణలోకి తీసుకుని.. ఎవరిని తొలగిస్తున్నారో వారిని అదే సామాజిక వర్గ నేతతో భర్తీ చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర కేబినెట్‌లో మార్పులు జరగనున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన విషయంలో కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం కేబినెట్‌లో కొనసాగుతున్న మంత్రుల్లో ఒకరు, లేదా ఇద్దరిని తప్పించి.. వారి స్థానంలో కొత్త వారిని తీసుకురావాలని యోచిస్తున్నట్లు సమాచారం. మంత్రి పదవుల నుంచి తప్పించిన వారికి ప్రమోషన్లు ఇచ్చి పార్టీలో ఉన్నత పదవులు కట్టబెట్టాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక ఏ సామాజిక వర్గ మంత్రిని తొలగిస్తున్నారో.. కొత్తగా అవకాశం కల్పించే వారిని కూడా అదే సామాజిక వర్గం నుంచి తీసుకురావాలని తెలుస్తోంది. ఇక మంత్రివర్గం నుంచి తీసేసిన వారిని వారి సీనియారిటీని ఆధారంగా చేసుకుని.. సీడబ్ల్యూసీ, ఏఐసీసీ పదవులు ఇవ్వనున్నట్లు ప్రచారం సాగుతోంది. దీనికి సంబంధించి ఆయా మంత్రులకు ఇప్పటికే - మిగతా5లో



## కిలోమీటర్ల మేర బారులు తీరిన ఆటోలు

**హైదరాబాద్ మార్చి 24:** నగరంలో కొన్నిచోట్ల పెట్రోల్ కొరత వేధిస్తోంది. నగరంవ్యాప్తంగా పలు పెట్రోల్ బంకులు మూతపడటంతో వాహనదారులు చుక్కలు చూస్తున్నారు. ముఖ్యంగా ఉప్పల్, మల్లాపూర్ తదితర ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల యజమానులు సడన్‌గా విక్రయాలను నిలిపివేసి, గేట్ల వద్ద నో స్టాక్‌బోర్డులను ఏర్పాటు చేశారు. దీంతో పెట్రోల్ కోసం కిలోమీటర్ల మేర తిరుగుతున్న వాహనదారులకు నిరాశే ఎదురవుతోంది. అయితే, క్షేత్రస్థాయిలో అసలు నిల్వలు లేక బంకులు మూసేశారా? లేక పెరగబోయే ధరల దృష్ట్యా లాభాల కోసం యజమానులే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు గ్యాస్ సిలిండర్ల కోసం ఆటోలు బారులు తీరుతుంటే, మరోవైపు పెట్రోల్ బంకులు మూతపడటం సామాన్యుల జీవితాన్ని అతలాకుతలం చేస్తోంది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఈ కృత్రిమ కొరతపై స్పందించకపోవడం, బంకుల తనిఖీలు చేపట్టకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసర ఇంధన సరఫరాపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. ఉప్పల్, మల్లాపూర్ వంటి ప్రధాన ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు అకస్మాత్తుగా మూతపడ్డాయి. లాభాల కోసం యజమానులు - మిగతా5లో

## బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డికి సీతక్క కౌంటర్....

**హైదరాబాద్, మార్చి 24:** గత పదేళ్లుగా వికలాంగులు, వితంతువుల పెన్షన్లు పెంచలేదు కానీ.. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ శాసన సభా పక్ష నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో మహేశ్వర్ రెడ్డికి సీతక్క కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం తమ ప్రభుత్వం అధికంగా నిధులు వెచ్చిస్తుందన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా.. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా? అంటూ వారిని సూటిగా ప్రశ్నించారు. వ్యవసాయంపై కేంద్రం నల్ల చట్టాలు తీసుకు వస్తే.. దీనిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటం చేశారన్నారు. దాంతో కేంద్రం వెనక్కి తగ్గిందని సీతక్క గుర్తు చేశారు. దేశంలో బడా పారిశ్రామికవేత్తలకు చెందిన రూ.16 లక్షల కోట్లను రుణమాఫీ చేశారు కానీ రైతు రుణమాఫీ మాత్రం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త రేషన్ కార్డు ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ బీజేపీ నేతల వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. బ్యాంకింగ్ రుణాల కింద రూ.58 వేల కోట్ల మంజూరు చేశామని సీతక్క గుర్తు చేశారు. అలాగే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, సన్న వడ్లతోపాటు రూ. నాలుగున్నర లక్షల కోట్లతో ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని తెలిపారు. మీ



ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు పని లేదన్నారు. రైతులకు ప్రతి నెల పెన్షన్స్ ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చిందన్నారు. అదే విధంగా విదేశాల్లోని నల్లధనాన్ని తెచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని ప్రకటించారని చెప్పారు. రూ. 50కే లీటర్ పెట్రోల్ ఇస్తామన్నారని సీతక్క గుర్తు చేశారు. కానీ పెట్రోల్ ధరలు ఇష్టారాజ్యంగా పెంచారంటూ కేంద్రంపై నిప్పులు చెరిగారు. విభజన హామీలు నెరవేర్చకుండా వట్టిగా ప్రసంగిస్తే ఏం ఉపయోగం అంటూ బీజేపీ నేతలకు ఈ సందర్భంగా సీతక్క చురకలంటించారు. తెలంగాణ ప్రజలు చెల్లించే పన్నులు కావాలి కానీ.. ఆ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు మాత్రం పట్టవా అంటూ బీజేపీ నేతలను ఈ సందర్భంగా నిలదీశారు. గత ప్రభుత్వ తీరు వల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన హామీలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని సీతక్క స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆర్థిక చేయూతతో నాలుగు లక్షల 70 వేల మంది మహిళలు వ్యాపారాలు చేసుకుంటున్నారని వివరించారు.

## రాహుల్ గాంధీ వర్సెస్ నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఆ రాహుల్ గాంధీ సమయం దొరికితే చాలు నరేంద్ర మోడీ మీద మండిపడుతుంటాడు. రాజకీయానికి.. జాతీయభావానికి తేడా ఏమిటో రాహుల్ గాంధీకి ఇంకా తెలియదు. రాహుల్ గాంధీకి చెప్పేవారు లేరా.. చెబితే వినిపించుకోడా.. ఏంటో కాంగ్రెస్ పార్టీకి దురవస్థ. రాహుల్ గాంధీ లో లోపాలే నరేంద్ర మోడీకి వరాలుగా మారుతున్నట్టున్నాయి. అందువల్లే ఏక ఛత్రాధిపత్యంగా నరేంద్ర మోడీ దేశాన్ని పాలిస్తున్నారు .మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో.. భారత్ పై ఏదో ఒక రూపంలో ఆ ప్రభావం పడుతుందని అందరూ అనుకున్నారు. అనుకున్నట్టుగానే చమురు.. గ్యాస్ విషయంలో భారత్ మీద ఆ ఎఫెక్ట్ పడింది. ప్రపంచంలోనే అతిపెద్ద కన్స్యూమర్ మార్కెట్ గా భారత్ ఉంది. చమురు, గ్యాస్ వంటివి సరఫరా కాకపోతే దేశంలో పరిస్థితి దారుణంగా మారుతుంది. అందువల్లే నరేంద్ర మోడీ ఇక్కడ తన చాకచక్యాన్ని ప్రదర్శించారు. ఎంతో చతురతతో ప్రపంచ దేశాలను ఒప్పించారు. ఇరాన్ - మిగతా5లో

## అందుబాటులోకి జెన్ జీ కీ బోర్డు

**హైదరాబాద్, మార్చి 24:** స్తుత కాలంగా డిజిటల్ యుగంగా మారిపోయింది. ఇంటర్నెట్ జీవితాన్ని, పనిని అత్యంత సులభతరం చేసింది. ఇంటి నుండే దూరపు బంధువులతో సంప్రదించడం, మాట్లాడటం సులభమైంది. సాంకేతికత కారణంగా, గంటల సమయం పట్టే పనులు ఇప్పుడు నిమిషాల్లో పూర్తవుతున్నాయి. మొత్తమ్మీద, ప్రస్తుత కాలం డిజిటల్ కమ్యూనికేషన్ యుగం, కానీ సైబర్ మోసాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్టులు వంటి సంఘటనలు ఈ డిజిటల్ కమ్యూనికేషన్‌కు అతిపెద్ద సవాలుగా మారాయి. దీనికి ప్రధాన కారణం అసురక్షిత డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు అంటే అప్లికేషన్‌లను - మిగతా5లో

# సంపాదకీయం

## యుద్ధనౌకల్లో సైనిక తిరుగుబాట్లు!

ఇజ్రాయెల్ ఒత్తిడితో ఇరాన్‌పై కయ్యానికి కాలు దువ్విన అమెరికా పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. సుదీర్ఘ కాలం యుద్ధాన్ని కొనసాగించలేక, నిలిపివేయలేక అగ్రరాజ్యం సతమతమవుతున్నది. మిత్రదేశాల నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో సంకటాన్ని ఎదుర్కొంటున్నది. బయట నుంచి వ్యతిరేకత సంగతి అటుంచితే, ఇప్పుడు సొంత సైన్యంలోనే తిరుగుబాటు మొదలైంది. అమెరికాకు చెందిన అతిపెద్ద యుద్ధనౌకను సొంత సైనికులే తగలబెట్టే స్థాయి ఉపద్రవం అమెరికాను ఆలోచనలో పడేసింది. అగ్రరాజ్యం, ప్రపంచ దేశాల పెద్దన్నగా పేరొంది, ఆధిపత్యంతో, సామ్రాజ్యవాద కాంక్షతో రగిలిపోయే అమెరికా పరువుపోయే పరిస్థితి వచ్చింది. అంతా నా ఇష్టం.. నేను చెప్పిందే శాసనం.. నా మనఃసాక్షికి మాత్రమే నేను జవాబుదారీ అంటూ విర్రవీగుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇప్పుడు ఊహించని షాక్ తగిలింది. ఇరాన్ యుద్ధంలో పాల్గొంటున్న నౌకాదళ సైనికులు తిరుగుబాటు జెండా ఎగురవేశారు. ఇరాన్‌పై యుద్ధంలో కీలక పాత్ర పోషిస్తున్న అమెరికాకు చెందిన అతిపెద్ద యుద్ధనౌక యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్‌లో మంటలు చెలరేగాయి. ఇది అగ్ని ప్రమాదం అని అమెరికా బయటకు చెప్తున్నది. కానీ ఈ మంటలు మామూలు మంటలు కాదని, సైనిక తిరుగుబాటు ఆగ్రహ జ్వాలలు అని విశ్వసనీయవర్గాల సమాచారం ఆధారంగా ప్రఖ్యాత మీడియా సంస్థలు కథనాలు వెలువరిస్తున్నాయి. అమెరికా నావికాదళ దర్యాప్తు సంస్థ కూడా నౌకలో జరిగిన ఘటనపై తిరుగుబాటు కోణంలో విచారణ చేపట్టింది. యుద్ధం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా గ్యాస్, చమురు కొరత ఏర్పడింది. ధరలు భారీగా పెరిగిపోయి ఆర్థిక వ్యవస్థలు దుర్భరంగా మారాయి. దీనంతటికీ కారణమైన అమెరికా పట్ల చిరకాల మిత్రదేశాలు, గల్ఫ్ దేశాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. అంతేకాకుండా అగ్రరాజ్యానికి దూరం జరుగుతున్నాయి. ఇదంతా ప్రపంచ వ్యాప్తంగా అమెరికా ఎదుర్కొంటున్న పరిస్థితి. అంతేకాకుండా ఇప్పుడు సొంత సైన్యంలోనే తిరుగుబాటు మంటలు రగులుతున్నాయి. ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో నెలల తరబడి విధుల్లో ఉన్న సైనికులు విసిగివేసారిపోయారు. ఇదే సమయంలో యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్ యుద్ధనౌకలో అగ్నికీలలు ఎగిసిపడ్డ ఘటనలో కుట్ర కోణం ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. సైనికులు ఇంటికి తిరిగి రావాలనే ఆలోచనలో ఇలాంటి చర్యకు పాల్పడి ఉండారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్‌లో అగ్నికీలలు ఎగిసిపడటం సైనిక తిరుగుబాటు అనేది కేవలం పుకారు లేదా ప్రచారం ఎంతమాత్రం కాదు. ఈ వ్యవహారంపై విశ్వసనీయ సమాచారం ఉన్నట్టుగా ది న్యూయార్క్ టైమ్స్, ఫస్ట్‌పోస్ట్, గ్రీక్‌సిటీ టైమ్స్ కథనాలు ప్రచురించాయి. ఇదే విషయంపై అమెరికా నావికాదళం స్పందిస్తూ మార్చి 12న యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్‌లో ఘోర అగ్ని ప్రమాదం జరిగినట్టుగా నిర్ధారించింది. మంటలు ముందుగా నౌక పక్క భాగంలోని లాండ్రీలో మొదలయ్యాయని పేర్కొన్నది. మంటలు 30 గంటల పాటు కొనసాగాయని, మొత్తం 600 మంది సైనికులు నివసించే గదులు దగ్ధమయ్యాయని స్పష్టంచేసింది. అదేవిధంగా దట్టమైన పొగ వల్ల ఇద్దరు సైనికులు గాయపడ్డారని వెల్లడించింది. అమెరికాకు చెందిన యుద్ధనౌకలలో యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్ కొత్తది, ఖరీదైనది. దీని విలువ సుమారు 13 బిలియన్ డాలర్లు (రూ.1.1లక్షల కోట్లు). అయితే మంటలు వ్యాపించడానికి ముందుగా గుర్తుతెలియని వ్యక్తులు వాక్యూమ్ టాయిలెట్స్‌ను టీషర్ట్స్, తాళ్లతో మూసివేసినట్టు తెలుస్తున్నది. దీంతో ప్రమాద తీవ్రత పెరిగిందని మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది శ్రమించాల్సి వచ్చిందని వివరించింది. అమెరికా నావికాదళ నేర దర్యాప్తు సంస్థ (ఎన్‌సీఐఎస్) కుట్ర కోణంలో విచారణ చేపట్టింది. నౌకను మరమ్మతుల కోసం గ్రీక్‌కు తీసుకెళ్లాల్సి ఉన్నట్టు అమెరికా నౌకాదళ అధికారులు చెప్తున్నారు. అమెరికా సైనికులు ఇరాన్‌పై ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ సన్నాహాలు జరుగుతున్నప్పటి నుంచి పది నెలలుగా నౌకలోనే ఉన్నారు. నిరంతర ఆజ్ఞలు, హోర్ముజ్ జలసంధి వద్ద క్షిపణి ముప్పు, విధులు పొడగించడం, సెలవులు లేకపోవడంతో సైనికులు తీవ్ర అసహనంతో ఉన్నారు. ఈ తతంగమంతా వదిలేసి ఇంటికి వెళ్లిపోదామనే ఉద్దేశంతో ఉన్నట్టు వాదన వినిపిస్తున్నది. ఇదే విషయంపై ఇరాన్ ప్రసార మాధ్యమాల్లో భయపడ్డ అమెరికన్లు సొంత యుద్ధనౌకను తగలబెట్టుకున్నారు అని కథనాలు ప్రసారమవుతున్నాయి. సైనికుల తీవ్ర అలసటే ప్రధాన కారణమని అమెరికా మీడియావర్గాల్లో వాదన వినిపిస్తున్నది. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం గురించి భారతీయ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. ఇదంతా ఎక్కడో జరుగుతున్న పరిణామాలుగా చూడనక్కరలేదు. ఏ యుద్ధం వల్లనైతే అమెరికా సైనికులు అలసిపోయారో, అదే యుద్ధం మన దేశంలో చమురు, ఎల్పీజీ సిలిండర్ల సరఫరాపై ప్రభావం చూపుతుంది. భారత్ దిగుమతి చేసుకుంటున్న ఎల్పీజీలో 80-85% ఎల్పీజీ, చాలా వరకు ముడి చమురు, ఎల్ఎన్‌జీ గల్ఫ్ నుంచి హోర్ముజ్ జలసంధి మీదుగా దిగుమతి అవుతుంది. దిగుమతికి ఆటంకం ఏర్పడితే యుద్ధం ప్రభావం మన వంట గదులు, ప్రయాణాల మీద కూడా పడుతుంది. ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్‌పై అమెరికా దాడులు ప్రారంభించింది. ఇరాన్ అణు ఇంధన కేంద్రాలను ధ్వంసం చేసి, ఆ దేశ నాయకత్వాన్ని తొలగించాలనే లక్ష్యంతో రంగంలోకి దిగింది. గల్ఫ్ దేశాలైన సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్‌లో వేలాది మంది అమెరికా సైనికులు ఉన్నారు. కానీ యుద్ధం గురించి అమెరికా తమకు సమాచారం ఇవ్వలేదని ఆయా గల్ఫ్ దేశాలు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నాయి. ఇదే నేపథ్యంలో ఇరాన్ జరిపిన క్షిపణి ప్రతిదాడులు గల్ఫ్ దేశాల భూభాగాలను తాకాయి. ఈ దాడుల నుంచి రక్షించుకునేందుకు గల్ఫ్ దేశాలు తమ సొంత రక్షణ వ్యవస్థలను వినియోగించుకోవాల్సి వచ్చింది. అమెరికా మాత్రం కేవలం ఇజ్రాయెల్‌ను రక్షించడంపైనే దృష్టి సారించింది. ఇప్పుడు చాలావరకు గల్ఫ్ దేశాలు ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నాయి. అమెరికా వైఖరి పట్ల ఫిర్యాదు చేస్తున్నాయి. అమెరికా తమను ఒంటరిని చేసి వదిలేసినట్టు చెప్పుకొంటున్నాయి. మరోవైపు యూరోపియన్ యూనియన్ మిత్ర దేశాలు కూడా దాడులు ఆపాలని, చర్చలు జరపాలని కోరుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా మిత్రబలం క్రమంగా తగ్గుతున్నది. విమాన వాహక నౌకలు అమెరికా సైనిక శక్తికి ప్రతీకలు. వీటిలో గెరాల్డ్ ఆర్.ఫోర్డ్ ఒక కీర్తి కిరీటం వంటిది. అణు ఇంధనంతో నడిచే ఈ యుద్ధనౌక 75 ఫైటర్ జెట్స్‌ను మోసుకెళ్తుంది. ఇందులో 5000 మంది నావికులు ఉంటారు. అమెరికా నిమిట్జ్ క్లాస్ యుద్ధనౌకలైన అబ్రహాం లింకన్, రొనాల్డ్ రీగన్ నౌకలను ఇరాన్ సమీపంలో దశాబ్దాలపాటు మోహరించింది. ఇటీవల మూడు యుద్ధనౌకలను పంపింది. తమను ఎవరూ ఏమీ చేయలేరని, ఓడించడం అసాధ్యమని బలం చాటుకోవడమే అమెరికా ఉద్దేశం. కానీ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్ కథనం మరో పాఠం చెప్తున్నది. యంత్రాలు ఎంత శక్తిమంతమైనవైనా, వాటిని నడిపే మనుషులు విసిగిపోతే వ్యవస్థ కుప్పకూలుతుంది. అలాగే అమెరికా సైనికులు బహిరంగంగా తిరుగుబాటు చేయకపోయినా నిశ్శబ్దంగా విధ్వంసానికి పాల్పడినట్టు తెలుస్తున్నది. దీంతో అమెరికా రక్షణ గోడకు ఒక చిల్లు పడిందని నిపుణులు అభివర్ణిస్తున్నారు. అమెరికా సైన్యంలో ఇలాంటి నిశ్శబ్ద తిరుగుబాట్లు ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా సుదీర్ఘ యుద్ధాలు జరుగుతున్నప్పుడు అగ్రరాజ్య సైన్యంలో తిరుగుబాట్లు జరిగాయి. 1960-70లలో వియత్నాం యుద్ధం సమయంలో అమెరికా సైనికులు అలసిపోయి, సొంత సైనిక అధికారులపైనే గ్రనేడ్స్ విసిరారు. 1969-72 మధ్య కాలంలో ఇలాంటి 904 ఘటనలు జరగగా 86 మంది అధికారులు మరణించారు. వియత్నాం యుద్ధం తర్వాత సుదీర్ఘమైన యుద్ధాలు ఉండబోవని, సైనికుల రొటేషన్ పద్ధతి అమలు చేస్తామని అమెరికా ప్రభుత్వం తమ సైన్యానికి చెప్పింది. కానీ మళ్లీ ఇరాక్, అఫ్గనిస్థాన్‌తో సుదీర్ఘ యుద్ధాలు జరిపింది. అమెరికా సైనికులు కొందరు ఆత్మహత్యలు చేసుకోగా, మరికొందరు పారిపోయారు. మళ్లీ ఇప్పుడు గెరాల్డ్ ఆర్.ఫోర్డ్‌లో చెలరేగిన మంటలు ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. యుద్ధంలో జరిగే ప్రాణనష్టాన్ని దేశాల నాయకత్వాలు మర్చిపోతే బలమైన సైన్యాలు, యుద్ధనౌకలు కూడా నిశ్శబ్దంగా తిరుగుబాటు చేస్తాయి.

# చిన్నారి ఋత్వికకు పునర్జన్మ....

### మానవత్వానికి నిలువుటద్దంగా నిలిచిన సహాయం



**పరకాల, మార్చి 24 అక్షర సవాల్:** పరకాల పట్టణానికి చెందిన బొచ్చు శరత్--చైతన్య దంపతుల ఆరు నెలల కుమార్తె ఋత్విక గుండె సంబంధిత సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, అత్యవసర శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన ఆ కుటుంబం చికిత్స ఖర్చులను భరించలేని పరిస్థితిలో ఉండటంతో, మార్చి 8న వారు ఐనగాలా వెంకట్రాంరెడ్డిను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఆయన, తన ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అపోలో హాస్పిటల్ యాజమాన్యంతో సంప్రదించి, 'హృదాన్' కార్యక్రమం కింద చిన్నారి ఋత్వికకు జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో మార్చి 18న ఉచితంగా గుండె శస్త్రచికిత్స చేయించారు. ఆపరేషన్ విజయవంతంగా పూర్తయిందని వైద్యులు ధృవీకరించారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యంగా కోలుకుంటోంది. ఈ నేపథ్యంలో, నిన్న రాత్రి చిన్నారి ఋత్వికతో కలిసి ఆమె తల్లిదండ్రులు ఐనగాలా వెంకట్రాంరెడ్డిని వారి నివాసంలో కలుసుకుని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ బిడ్డకు పునర్జన్మ ప్రసాదించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు వ్యక్తం చేశారు. పాప ఆరోగ్యంగా ఉండటం చూసి వెంకట్రామ్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ, ఆమె భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు. ఈ ఘటన మానవత్వానికి నిలువుటద్దంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## లచ్చా నాయక్ చిత్రపటానికి నివాళులు

### జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చా నాయక్ చిత్రపటానికి నివాళులర్పించిన డీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్,ఉప సర్పంచ్ వరంగల్ జిల్లా గుగులోత్ రవీందర్ నాయక్



**మహబూబా బాద్,మార్చి 24 అక్షర సవాల్ :** జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్య నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పించిన డిసిసి ఎస్టీ సెల్ చైర్మన్ మరియు సర్పంచ్, ఉప సర్పంచ్ వినోద రవీందర్ నాయక్, ట్రైసిటీస్ గోర్ బంజారా సంఘం నాయకులు డా. చందు నాయక్. భూక్యా రాజునాయక్. కేలోతు బిక్షపతి నాయక్, భూక్యా తిరుపతి నాయక్, డా. రాజునాయక్, భూక్యా భద్ర నాయక్, లకావత్ రవీందర్ నాయక్, నరసింహ నాయక్, సాంబయ్య నాయక్, జుంకీలాల్ నాయక్, భగవాన్ నాయక్ తదితరులు మంగళ వారం హుస్సేన్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది.



హుసేన్ నాయక్ ను పరామర్శించిన ఏఎస్పి నరేష్ కుమార
జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులుజాటోతు హుస్సేన్ నాయక్ ను... భూపాల్ పల్లి ఏఎస్పీ ఆంగో తు నరేష్ కుమార్ ప్రమర్శించారు. మంగళవారము గూడూరు మండలంలోని మచ్చర్ల గ్రామంలో వారి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రైబల్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ నాయక్, డా. ఉదయ్ సింగ్, టిజె డబ్ల్యూ యు రాష్ట్ర ఊ పా ధ్యక్షులు మధు గౌడ, బీజేపీ రాష్ట్ర నాయకులు నాను నాయక్,రాము నాయక్ లు పాల్గొన్నారు.

# డబ్బు కడుతున్నా డేటా మాయం

రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా ప్రస్తావించే ప్రతి అంశం సగటు భారతీయుడు ఆలోచనలకూ చాలా దెగ్గరగా ఉంటుంది. ఇప్పటి అనేక అంశాలపై రాజ్యసభలో ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇక తాజగా ఆయన రోజువారీ డేటా లిమిట్స్‌తో వచ్చే మొబైల్ రీచార్జ్ ప్లాన్లపై చర్చించారు. తాజాగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం చాలా టెలికాం సంస్థలు భారీగా డేటా ఇస్తున్నాయి వంటి రోజువారీ డేటా పరిమితులను అందిస్తున్నాయి. అయితే వినియోగదారులు పూర్తిగా డేటా ఉపయోగించకపోతే, మిగిలిన డేటా అర్ధరాత్రి తర్వాత పూర్తిగా రద్దవుతోంది. ఉదాహరణకు, 2+దీ ప్లాన్ తీసుకున్న వినియోగదారు 1.5+దీ మాత్రమే వాడితే, మిగిలిన 0.5+దీ డేటా పూర్తిగా పోతుంది. దీనికి రిఫండ్ లేదా రోల్‌ఓవర్ వంటి అవకాశం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నేటి ఆధునిక యుగంలో మనిషికి గాలి, నీరు ఎంత అవసరమో, ఇంటర్నెట్ కూడా అంతే అవసరం. అయితే వినియోగదారులు డబ్బులు చెల్లించి కొనుగోలు చేసిన మొబైల్ డేటా, నిర్ణీత గడువులోగా వాడకపోతే వృథాగా పోతుంది. దీనిపై రాజ్యసభలో చర్చ జరిగింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతూ టెలికాం కంపెనీల ప్రస్తుత విధానాల్లో మార్పులు రావాలని డిమాండ్ చేశారు. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఆయన పలు కీలక సంస్కరణలను ప్రతిపాదించారు.ప్రస్తుతం టెలికాం రంగంలో ఉన్న అతి పెద్ద లోపాన్ని రాఘవ్ చద్దా సభ దృష్టికి తీసుకొచ్చారు. వినియోగదారులు ప్రతిరోజూ నిర్దిష్ట డేటా పరిమితి కోసం ముందుగానే డబ్బులు చెల్లిస్తున్నారు. ఉదాహరణకు ఒక



వినియోగదారు రోజుకు 2జీబీ డేటా ప్లాన్ తీసుకుంటే,, అందులో కేవలం 1.5 జీడీ మాత్రమే వాడితే, మిగిలిన 0.5జీ డేటా అర్ధరాత్రి దాటగానే ఎక్స్‌పైర్ అయిపోతుంది. వినియోగదారుడు ఇప్పటికే ఆ జేటా కోసం డబ్బు చెల్లించాడు. అలాంటప్పుడు అది వృథా కావడం లేదా వెనక్కి తీసుకోవడం బాగా లేదు అని చద్దా స్పష్టం చేశారు. ఇది ఏదో అనుకోకుండా జరుగుతున్న పొరపాటు కాదని, టెలికాం కంపెనీలు కావాలనే అనుసరిస్తున్న వ్యూహాత్మక విధానమని ఆయన మండిపడ్డారు. దీని వల్ల వినియోగదారులు తాము పూర్తిగా వాడుకోలేని సామర్థ్యం కోసం పదే పదే డబ్బులు చెల్లించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టెలికాం వినియోగదారుల హక్కులను కాపాడేందుకు రాఘవ చద్దా ప్రధానంగా మూడు ప్రతిపాదనలు తీసుకొచ్చారు.ప్రస్తుత పద్ధతిలో మిగిలిపోయిన డేటా మరుసటి రోజుకు కలవదు. అలా కాకుండా ఒక రోజు మిగిలిపోయన డేటాను మరుసటి రోజు కోటాకు జోడించలా అన్ని టెలికాం సంస్థలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీని వల్ల వినియోగదారులు తాము కొనుగోలు చేసిన ప్రతి డేటాను సద్వినియోగం చేసుకోనే వీలు ఉంటుంది. కొంతమంది వినియోగదారులు నిరంతరం తమ డేటా పూర్తిగా వాడలేపోతుంటారు. అటువంటి వారి విషంలో, నెల చివరన మిగిలిపోయిన డేటాను లెక్కించి, దాని విలువను బట్టి తదుపరి నెల రీఛార్జ్ మొత్తం తగ్గింపు ఇవ్వాలని చద్దా ప్రతిపాదించారు. ఇది వినియోగదారుల ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని అన్నారు. డేటా బదిలీ అవకాశం: డేటాను వినియోగదారుడి డిజిటల్ ఆస్తిగా భావించాలని రాఘవ్ చద్దా ఒక వినూత్న ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. మనం బ్యాంకు నుంచి డబ్బులను ఇతరులకు పంపినట్టుగానే మన దగ్గర మిగిలిపోయిన డేటాను స్నేహితులకు, లేదా బంధువులకు బదిలీ చేసుకునే వెసులుబాటు ఉండాలని కోరారు. భారత్ డిజిటల్ ఇండియా దిశగా వేగంగా అడుగులు వేస్తున్న టైంలో డిజిటల్ సేవలు అందరికీ అందుబాటులో ఉండాలని అదే సమయంలో అవి పారదర్శకంగా ఉండాలని చద్దా పేర్కొన్నారు. మీరు ఒక వస్తువు కోసం డబ్బు చెల్లిస్తే అది మీ ఆస్తి అవుతుంది. అది వాడినా వాడకపోయినా మీకే చెందాలి. డేటా విషయంలో కూడా ఇదే సూత్రం వర్తించాలి అన్నారు. కేవలం డేటా మాయమైపోవడం వల్ల టెలికాం కంపెనీలు కోట్లాది రూపాయల లాభాలను గడిస్తున్నాయని, ఇది వినియోగదారులను వంచించడమేనని అన్నారు.

## బెంగాల్ కు చంద్రబాబు

# తమిళనాడుకు పవన్

**న్యూఢిల్లీ, మార్చి 23:**దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అందుకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసింది ఎన్నికల కమిషన్. పశ్చిమబెంగాల్, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేరుగా తలపడుతోంది అస్సాం, పశ్చిమ బెంగాల్లో.. అయితే తమిళనాడులో సైతం ఎన్డీఏ పరంగా గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది. ఈ తరుణంలో తన మిత్రులను ఉపయోగించుకోవాలని చూస్తోంది. ప్రధానంగా ఏపీ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లను ప్రచారానికి పిలిచినట్లు తెలుస్తోంది. ముగ్గురికి మూడు రాష్ట్రాలు ప్రచార బాధ్యతలను అప్పగించినట్లు సమాచారం. బిజెపి పెద్దలు కోరడంతో ఈ ముగ్గురు నేతలు సమ్మతించినట్లు తెలుస్తోంది.ఏపీ సీఎం చంద్రబాబును పశ్చిమ బెంగాల్లో ఎన్నికల ప్రచారానికి కేంద్ర పెద్దలు ఆహ్వానించినట్లు ప్రచారం సాగుతోంది. ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో పాల్గొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఏపీ సీఎం చంద్రబాబుతో గతంలో మంచి సంబంధాలు ఉండేవి. ఎన్డీఏ ను విభేదించినప్పుడు చంద్రబాబు మమతా బెనర్జీతో కలిసి రాజకీయ వేదికలు పంచుకున్నారు. అందుకే ఇప్పుడు చంద్రబాబును రంగంలోకి



దించితే మమతా బెనర్జీని ఇరకాటంలో పెట్టవచ్చని కేంద్ర పెద్దల ఆలోచన. పైగా పశ్చిమ బెంగాల్లో తెలుగు ప్రజలు కూడా ఉన్నారు. వారిలో మెజారిటీ వర్గం చంద్రబాబు నాయకత్వాన్ని సమర్థిస్తూ ఉంటుంది. అందుకే చంద్రబాబుతో ప్రచారం చేయిస్తే వర్కౌట్ అవుతుందని కేంద్ర పెద్దల ఆలోచన. కేంద్ర పెద్దలు ఆహ్వానించేసరికి చంద్రబాబు ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తమిళనాడులో ఎన్నికల ప్రచారానికి రావాలని కేంద్ర పెద్దలు ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఆది నుంచి తమిళనాడు విషయంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటారు. సనాతన ధర్మం నినాదం చేసేటప్పుడు ఎక్కువగా తమిళనాడు నుంచి అభ్యంతరాలు వచ్చాయి. వారికి అంతే ధీటుగా సమాధానాలు చెప్పారు పవన్ కళ్యాణ్. తమిళనాడులో ద్రవిడ సిద్ధాంతం బలంగా ఉంటుంది. సనాతన ధర్మంతో పవన్ కళ్యాణ్ ప్రజల్లోకి బలంగా వెళ్తున్న తరుణంలో.. తమిళనాడు లో ఆయన అయితే తట్టుకోగలరు అన్న నిర్ణయానికి కేంద్ర పెద్దలు వచ్చినట్లు తెలుస్తోంది. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో పవన్ కళ్యాణ్ ముమ్మరంగా పాల్గొనే అవకాశాలు ఉన్నాయి.ఇంకోవైపు మంత్రి నారా లోకేష్ కు అస్సాం ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని కేంద్ర పెద్దలు ఆహ్వానించినట్లు తెలుస్తోంది. అక్కడ బిజెపి అధికారంలో ఉంది. మరోసారి నిలబెట్టుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతోంది. అక్కడ యువ ఓటర్లు అధికం. వారిని ఆకట్టుకోవాలంటే లోకేష్ లాంటి యువనేత అవసరం. మొన్నటి ఎన్నికల్లో బీహార్లో నారా లోకేష్ ప్రచారం చేశారు. ఆ ప్రచారం ఫలించింది. లోకేష్ పాల్గొన్న ప్రాంతాల్లో ఎన్డీఏ ఘనవిజయం సాధించింది. అందుకే ఇప్పుడు అస్సాంలో ఎన్నికల ప్రచారం చేయాలని బిజెపి ఆహ్వానించేసరికి లోకేష్ సమ్మతించినట్లు సమాచారం. మొత్తానికైతే ముగ్గురు నేతలు ఎన్నికల ప్రచారంలో బిజీ కానున్నారు అన్నమాట.

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం
# తెలంగాణ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం..





**హైదరాబాద్, మార్చి 24 అక్షర సవాల్ :**హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం (గూ×దీూ) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మోహన్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ మహోత్సవానికి బంజారా సమాజానికి చెందిన పలువురు ప్రముఖులు, పెద్దలు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్య అతిథులుగా శ అమర్ సింగ్ తిలావట్, మాజీ మంత్రివర్యులు రవీంద్రనాథ్, ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్ , తారాచంద్, దేవిదాస్, ధనుంజయ, దీప్లాల్, రాంబాల్, బాబురావు, కిషన్ నాయక్, బస్కి నాయక్, ఆర్. సీతారాం, విష్ణు నాయక్, కిషన్ సింగ్, సుమన్ రాథోడ్, భీముడు జరుపల నవీన్, చంద్రు , తేజవత్ భీముడు నాయక్ మీడియా సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మాట్లాడిన పెద్దలు, నాయకులు బంజారా సమాజ ఐక్యతే భవిష్యత్ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. సమాజాన్ని బలోపేతం చేయడం ద్వారా బంజారా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని అన్నారు. అలాగే, రాబోయే రోజుల్లో రాజకీయ రంగంలో బంజారా సమాజం మరింతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జనాభా పెరుగుదల దృష్ట్యా భవిష్యత్తులో సీట్ల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నందున, ఇప్పటి నుంచే ఐకమత్యంతో రాజకీయంగా బలపడాలని సూచించారు. జాతీయ హక్కులు, గౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి బంజారా బాధ్యత అని పేర్కొంటూ, సమాజ అభ్యున్నతికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా, సంఘ ఐక్యతను ప్రతిబింబించే విధంగా జరిగింది

## "దేశభక్తి"ని చాటిన
# ఏవివి వాకర్లు...

**- దురంధర్ - 2 చిత్రాన్ని వీక్షించిన ఏవివి వాకర్లు**

**వరంగల్ సిటీ, అక్షర సవాల్ :** ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం కోసం నిత్యం నడక, వ్యాయామం చేయడం మాత్రమే కాదు వైద్య శిబిరాలు, గో పూజలు, హోమాలు, దేవ దేవుల కళ్యాణాలు, సాంప్రదాయ వేడుకలు నిర్వహిస్తూ సమాజంలో అన్ని సంఘాలకు ఆదర్శంగా నిలుస్తోంది ఏవివి వాకర్స్ అసోసియేషన్. ప్రస్తుతం మరో అడుగు ముందుకేసి గత 5 రోజుల క్రితం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తున్న దురంధర్ - 2 చిత్రాన్ని 60 మంది వాకర్లు సమిష్టిగా వీక్షించి తమ దేశభక్తిని మూకుమ్మడిగా మరోమారు చాటుకున్నారు ఏవివి వాకర్లు. వరంగల్ నగరంలోని జెమిని థియేటర్ లో మంగళవారం సాయంత్రం ఫస్ట్ షో దురంధర్ -2 తెలుగు వర్షన్ వీక్షించిన ఏవివి వాకర్లు సినిమా మధ్యలో "భారత్ మాతాకీ జై !", జై భారత్.. జై హింద్!! అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దురంధర్ 1, దురంధర్ 2 సినిమాలను ప్రతీ భారతీయుడు తప్పక చూడాలని, తమ కుటుంబ సభ్యులకు, పిల్లలకు చూపించాలనీ కోరారు. దేశం కోసం, ధర్మం కోసం సమిష్టిగా ప్రతీ ఒక్కరూ నడుము కట్టి ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు. భావితరాలకు మన భారతదేశ గొప్పతనాన్ని తెలియచేయాలని ఏవివి వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏవివి వాకర్స్ ప్రతినిధులు ఎం.హరిప్రసాద్, ఆర్.మనోహర్, ఎం.సుధాకర్, పి.విశ్వప్రసాద్, పి.ధనుంజయ, వేణు, దివ్వెల పూర్ణ, బి.గోపి, జంపన్న, డి.శ్యామ్, లక్ష్మణ్, కె.రవి, నాగేశ్వర్ రావు, సంపత్, కరుణాకర్, రాజ్ కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాదెల్ల రాజు మృతి కేసులో
# మిస్టరీపై ఉత్కంఠ..

**ఫోరెన్సిక్ నివేదికపై ఆధారపడి దర్యాప్తు కొనసాగింపు**

**పోలీస్ హామీతో కుటుంబం ధర్నా విరమణ**




**గీసుగొండ, మార్చి 24 అక్షర సవాల్:** గీసుగొండ మండలం గొర్రెకుంట గ్రామానికి చెందిన ల్యాదెల్ల రాజు అనుమానాస్పద మృతి కేసు మరోసారి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కేసులో నిజానిజాలను వెలికితీయడానికి పోలీసులు శాస్త్రీయ దర్యాప్తును వేగవంతం చేస్తుండగా, ఫోరెన్సిక్ నివేదికపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఆ నివేదిక ఆధారంగానే కేసులోని మిస్టరీ వీడే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. సుమారు ఐదు నెలల క్రితం చోటుచేసుకున్న ఈ ఘటనను తొలుత గుండెపోటుగా భావించినప్పటికీ, కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్న అనుమానాల నేపథ్యంలో పోలీసులు కేసును లోతుగా పరిశీలిస్తున్నారు. గాయాలు, పోస్టుమార్టం నివేదికల మధ్య ఉన్న వ్యత్యాసాలపై స్పష్టత కోసం ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) నివేదికను కోరినట్లు సమాచారం. ఆ నివేదిక అందిన తర్వాతే తదుపరి కీలక చర్యలు తీసుకునే అవకాశముంది. మంగళవారం బాధిత కుటుంబ సభ్యులు గీసుగొండ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని న్యాయం కోరుతూ ధర్నా నిర్వహించారు. ల్యాదెల్ల రాజు కుమార్తె, భార్య ప్రియాంక ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు పాల్గొని, కేసులో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ధర్నా సమాచారం అందుకున్న మామునూరు ఏసీపీ వెంకటేష్ సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను విన్నారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సమక్షంలో కేసు పురోగతిపై సమీక్ష నిర్వహించి, పక్షపాతం లేకుండా విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. సీఐ విశ్వేశ్వర్ కూడా పక్కా ఆధారాలతోనే నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలీసుల హామీతో కుటుంబ సభ్యులు తమ ఆందోళనను తాత్కాలికంగా విరమించారు. కేసులో కీలక ఆధారాలు ఉన్నప్పటికీ విచారణలో ఆలస్యం జరుగుతోందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. గాయాల నమోదు, సీసీటీవీ ఫుటేజ్, కాల్ డేటా వివరాలు వెల్లడించకపోవడం, ఎఫ్ఎస్ఎల్ నివేదికలో జాప్యం వంటి అంశాలపై వారు ప్రశ్నలు లేవనెత్తారు. ప్రస్తుతం ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఆ నివేదిక ఆధారంగానే కేసు దిశ, తదుపరి చర్యలు నిర్ణయించనున్నట్లు పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

## అదనపు కలెక్టర్ ఆకస్మిక పర్యటన



**- పాఠశాలలు, నర్సరీ, పంచాయతీ పరిశీలన**

**నెక్కొండ, మార్చి 24 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావుపేటలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.వి. గణేష్ మంగళవారం ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఎంపీడీవో దయాకర్‌తో కలిసి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలు,నర్సరీ,గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. నర్సరీలో మొక్కల పెంపకం,నిర్వహణ తీరును పరిశీలించి సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తూ రోజువారీ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌ను గ్రామపంచాయతీ కార్యాలయంలో శాలువాతో సత్కరించారు. అనంతరం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం,మెనూ వివరాలను ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్ కుమార్‌ను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. భోజన నాణ్యతపై విద్యార్థులతో మాట్లాడి అభిప్రాయాలు సేకరించారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అభ్యాస పురోగతిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దయాకర్,గ్రామ సర్పంచ్ ఊడుగుల అశోక్,గ్రామ కార్యదర్శి నరేష్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,పాఠశాల ఉపాధ్యాయులు రవీంద్రనాథ్,గీత,యాకయ్య,భూలక్ష్మి,వెంకట్రాజం,దయాకర్,శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## బొల్లికొండలో
## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నెక్కొండ, మార్చి 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామంలో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేసి,ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లికొండ మాజీ సర్పంచ్ బానోతు శ్రీధర్ నాయక్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోతు చంద్రు నాయక్,ఉపాధ్యక్షుడు డప్పు వెంకన్న,వార్డు సభ్యుడు బానోతు సురేష్,బానోతు యాకు,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బానోతు నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రోత్సాహం...

## గీసుకొండలో 100% రాయితీపై కూరగాయల విత్తన కిట్స్ పంపిణీ



**గీసుగొండ, మార్చి 24 అక్షర సవాల్:** గీసుకొండ మండలం కొనయమాకుల రైతువేదికలో రైతులకు వ్యవసాయ అభివృద్ధి దిశగా కీలక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ డా. సత్యాశారద ఆధ్వర్యంలో పలువురు రైతులకు 100 శాతం రాయితీపై ఉచితంగా ఐదు రకాల కూరగాయల మినీ కిట్స్ విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కిట్స్‌లో టమాటా, పచ్చిమిరప, బెండ, తోటకూర, పాలకూర వంటి కూరగాయల విత్తనాలు ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా బీన్స్, బోడకాకర, బ్రోకోలీ, పొట్లకాయ వంటి తీగ జాతి కూరగాయలను సేంద్రీయ విధానంలో సాగు చేయాలని ఆమె సూచించారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతుల్లో పంటలు సాగు చేస్తే నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని, తద్వారా రైతులకు దీర్ఘకాలిక లాభాలు చేకూరుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా వెటర్నరీ అధికారి బాలకృష్ణ, జిల్లా ఫిషరీస్ అధికారి శ్రీపతి, మండల ఉద్యాన శాఖ అధికారి తిరుపతి, మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, మండల ఉద్యాన విస్తరణ అధికారి వేణు, సర్పంచ్ వజ్ర రాజు, రైతులు రహీం, శంకర్ రావు, రాజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో సేంద్రీయ సాగుపై అవగాహన పెరగడంతో పాటు, అధిక దిగుబడులు సాధించే దిశగా ప్రోత్సాహం లభించిందని అధికారులు తెలిపారు.

## మేడారంలో మొదలైన
# వనదేవతల హుండీల లెక్కింపు

**రికార్డు స్థాయి ఆదాయం వచ్చే అవకాశం**



**మంగపేట/ తాడ్వాయి, మార్చి 24, అక్షర సవాల్:**తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద ఆదివాసి గిరిజన దేవతల జాతర శ్రీ మేడారంలో సమ్మక్క-సారలమ్మ వనదేవతల హుండీ కానుకల లెక్కింపు ప్రక్రియ మంగళవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. ఇటీవలే ముగిసిన మహాజాతర అనంతరం భక్తులు సమర్పించిన కానుకలను అధికారులు లెక్కిస్తున్నారు. జాతర సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకోవడంతో, గద్దెలపై ఉన్న సుమారు 30 హుండీలు పూర్తిగా నిండిపోయాయి. జాతర ఈఓ వీరాస్వామి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈ లెక్కింపు కొనసాగుతోంది. గతంతో పోలిస్తే ఈసారి భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో, ఆదాయం కూడా రికార్డు స్థాయిలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మేడారంలోని హరిత హోటల్ ప్రాంగణంలో లేదా నిర్ణీత లెక్కింపు కేంద్రంలో సిబ్బంది భక్తిశ్రద్ధలతో ఈ లెక్కింపును నిర్వహిస్తున్నారు.

# ముత్యాలమ్మ స్థలం కబ్జా...

## పోలీసులకు ఫిర్యాదు చేసిన బొల్లం వాడ వాస్తవ్యులు...

**హనుమకొండ, అక్షర సవాల్:** న్యూ శాయంపేట శివారు బొల్లంవాడలో, 568 సర్వేనెంబర్‌లో గల 5 గుంటల భూమిని ముత్యాలమ్మ దేవస్థానం కొరకు సుమారు 100 సంవత్సరాలకు పూర్వమే పూర్వీకులు కెటాయించిన గుడిలో నేటి వరకు పూజలు కొనసాగిస్తున్నామని,దేవస్థానం ఆనుకొని ఉన్న స్థలములో వాసం స్వామి, వాసం శ్రీధర్‌లు తండ్రి కొడుకులు వ్యవసాయం చేసుకుంటూ నివసిస్తున్నారు. వారు దేవస్థానం భూమి కూడా తనకు చెందాలని భావించి ఆక్రమించుకొనే ప్రయత్నం చేస్తున్న క్రమంలో మేము గమనించి సదరు వ్యక్తులపై సుబేదారి పోలీస్ స్టేషన్‌లోతేది: 16 మార్చి న ఫిర్యాదు చేసాము. పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని ఇరువర్గాలు కూర్చని మాట్లాడుకొని సమస్య పరిష్కారం చేసుకొండని సూచించారు. ఈ ముత్యాలమ్మ దేవస్థానంలో గల అమ్మవారిని సుమారు 500లకు పైగా కుటుంబాలు నిత్యం పూజిస్తున్నారు. వర్ధన్నపేట మండలం తిడుగు గ్రామం నుండి 40 సంవత్సరాల క్రితం వలస వచ్చి ఇక్కడ స్థిరపడ్డ వాసం స్వామి కుటుంబం మా యొక్క ఆరాధ్యదైవమైన ముత్యాలమ్మ దేవాలయాన్ని ఆక్రమించుకోవాలని చూడడం కడు కోపనీయం. ఇది మా మనోభావాలను దెబ్బతీస్తుంది. గుడికి సంబంధించిన స్థలము ఆక్రమించుకొనడం వలన ప్రతి సంవత్సరం వంటలకు వచ్చేవారు, అదే విధంగా పిక్నర్ వచ్చేవారు, ఇతర ప్రాంతాల నుండి వచ్చేవారికి ఎలాంటి స్థలం లేకుండా ఇబ్బందిపడే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ అధికారులు ఇట్టి విషయమై దర్యాప్తు చేసి, ఈ గ్రామానికి చెందిన 500 కుటుంబాలకు మరియు ఇతర ప్రాంతాల నుండి వంటలకు వచ్చే వారికి న్యాయం చేకూర్చేలా, ఎలాంటి ఆక్రమణకు గురికాకుండా చూడాలని ముత్యాలమ్మ దేవాలయ కమిటీ, న్యూ శాయంపేట సభ్యులు:

బొల్లం రామకృష్ణ భూతం కుమారస్వామి గంద్రతి యాదగిరిబొల్లం రవీందర్ బొల్లం బస్వయ్య లు పాల్గొన్నారు.

# చెత్తా అంత మా నియోజకవర్గమా...

**హైదరాబాద్, మార్చి 24:**తెలంగాణ అసెంబ్లీ వేదికగా మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. తన నియోజకవర్గ సమస్యల గురించి ఆయన మాట్లాడుతూ... జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ దుస్థితిని వివరిస్తూ చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. నగరం నలుమూలల నుంచి వచ్చే చెత్త అంతా తన నియోజకవర్గంలోనే పడుతోందని, ఆ వాసన భరించలేక "నేను ఎందుకు మేడ్చల్ ఎమ్మెల్యేగా ఉన్నానా?" అని బాధపడుతున్నానని ఆయన వ్యాఖ్యానించారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డును 'స్పెషల్ కేటగిరి' కింద అభివృద్ధి చేయాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు. అక్కడ పేరుకుపోయిన చెత్త గుట్టల వల్ల స్థానిక ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా ఉన్న మేడ్చల్‌ను ముక్కలు ముక్కలు చేశారని అన్నారు. 61 గ్రామాలు, మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో కలిపేసి కేవలం 16 వార్డులుగా మార్చడం వల్ల అభివృద్ధి కుంటుపడిందని, కనీసం డ్రైనేజీలు, రోడ్లు కూడా సరిగ్గా లేవని మండిపడ్డారు.జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబును ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ... "శ్రీధరన్న.. జర నన్ను పగబట్టకే.. మా జిల్లా ఇంచార్జ్ మంత్రివి నువ్వే, మా మేడ్చల్ మీద కొంచెం కనికరం చూపించు" అంటూ తనదైన శైలిలో వేడుకున్నారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి జీహెచ్ఎంసీ నుంచి ప్రత్యేక నిధులు కేటాయించాలని విన్నవించారు. విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.



# ఏప్రిల్ 5న ముహూర్తం...

**కరీంనగర్, మార్చి 24:**కాంగ్రెస్ పార్టీకి జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రాజీనామా చేశారు. కొంతకాలంగా పార్టీ నాయకత్వంపై ఆయన ఆగ్రహం గా ఉన్నారు. తన విషయంలో పార్టీ వ్యవహరిస్తున్న తీరు పట్ల నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. సంజయ్ చేరిక తర్వాత జీవన్ రెడ్డి లో ఆగ్రహం మరింత పెరిగిపోయింది. తనకు అంతగా ప్రాధాన్యం లభించడం లేదని.. తన అనుచరులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని.. తన ప్రధాన అనుచరుడిని కొంతమంది వ్యక్తులు హలిత్య చేశారని.. కేసు విషయంలో పోలీసులను కలిసినప్పటికీ న్యాయం జరగలేదని జీవన్ రెడ్డి చెబుతున్నారు.జీవన్ రెడ్డి రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన గులాబీ పార్టీలో చేరడం ఖాయం అయిపోయింది. మొన్న జగిత్యాల నగరంలో నిర్వహించిన రంజాన్ వేడుకలలో ఆయన గులాబీ పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. దీంతో తన తదుపరి రాజకీయ ప్రయాణం గులాబీ పార్టీ నుంచి అని ఆయన సంకేతాలు ఇచ్చారు. ఏప్రిల్ 5న ఆయన గులాబీ పార్టీలో చేరుతారని తెలుస్తోంది. జగిత్యాల నగరంలో భారీ సభ ఏర్పాటు చేసి.. జీవన్ రెడ్డి గులాబీ పార్టీ కండువా కప్పుకోబోతున్నారని సమాచారం. ఇటీవల జీవన్ రెడ్డితో మంత్రులు శ్రీధర్, లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం మాట్లాడారు. అనేక రకాలుగా బుజ్జగింపులు చేశారు. అయినప్పటికీ జీవన్ రెడ్డి దిగి రాలేదు. తన నిర్ణయం ఫైనల్ అని స్పష్టం చేశారు....గులాబీ పార్టీలో జీవన్ రెడ్డి మాత్రమే కాకుండా, ఆయన అనుచరులు కూడా భారీగా చేయబోతున్నారని తెలుస్తోంది. అయితే కొంతమంది రాజకీయ విశ్లేషకులు జీవన్ రెడ్డి గులాబీ పార్టీలో చేరే విషయంపై ఒక ఆసక్తికరమైన చర్చను తెరపైకి తీసుకొచ్చారు. డిలిమిటేషన్ తర్వాత నియోజకవర్గాల పెంపు జరుగుతుందని.. అప్పుడు జగిత్యాల నుంచి జీవన్ రెడ్డి కోడలు చరిష్మారెడ్డి పోటీ చేస్తారని చెబుతున్నారు. దాన్ని అంచనా వేసి జీవన్ రెడ్డి గులాబీ పార్టీలో చేరుతున్నారని సమాచారం. మరోవైపు జీవన్ రెడ్డికి గులాబీ పార్టీ మంచి పదవి ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. ఆయనకు పార్టీ జనరల్ సెక్రెటరీ పదవి కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది.ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో జీవన్ రెడ్డి అనుచరులకు కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇవ్వలేదు. దీంతో ఆయన తన అనుచరులను స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దింపారు. వారి తరఫున ప్రచారం కూడా చేశారు. పోటాపోటీగా సాగిన ఎన్నికల్లో వారిని గెలిపించుకున్నారు. అయితే జగిత్యాల మున్సిపల్ పీఠాన్ని తన అనుచరులకు ఇవ్వాలని జీవన్ రెడ్డి కోరినప్పటికీ.. అధిష్టానం పట్టించుకోలేదు. దీంతో జీవన్ రెడ్డి నాటి నుంచి పార్టీ నాయకత్వంపై ఆగ్రహంతో ఉన్నారు. అందువల్లే తిరుగుజెండా ఎగరవేశారు. ఇప్పుడు ఏకంగా పార్టీకి రాజీనామా చేసి.. గులాబీ కండువా కప్పుకోబోతున్నారు.



# అందుబాటులోకి జెన్ జీ కీ బోర్డు

- మొదటి పేజీ తరువాయి

ఉపయోగించడం. విదేశాల నుండి పనిచేసే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సురక్షితం కాకపోవడమే పెద్ద సమస్య. అంటే, విదేశీ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించడం ద్వారా భారతదేశంలోని సామాన్య ప్రజలు సురక్షితంగా లేరని తాజా నివేదికలు చెబుతున్నాయి. అందువల్ల, ఇది జాతీయ భద్రతకు కూడా ముప్పుగా పరిగణించిందిఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, అనువాదిని ఏఐ సురక్షితమైన, నమ్మకమైన, పూర్తిగా స్వదేశీ డిజిటల్ ప్లాట్‌ఫామ్ అందుబాటులోకి వచ్చింది. హైప్డ్ సంవాదిని, దేశీ ఏఐ జెన్‌జెడ్ కీబోర్డ్ యాప్‌ను అభివృద్ధి చేసింది. వీటిని లాంఛనంగా ప్రారంభించారు., దేశీ ఏఐ జెన్‌జెడ్ కీబోర్డ్ యాప్‌ప్రస్తుతం 80 కోట్లకు పైగా భారత పౌరులు విదేశీయులు నిర్వహిస్తున్న డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌లపై ఆధారపడి ఉన్నారు. డేటా భద్రత, గోప్యత, భాషా సమ్మిళితత్వం వంటి సమస్యలు కీలకమయ్యాయి. సురక్షితమైన, స్వదేశీ, గోప్యతపై దృష్టి సారించిన ప్రత్యామ్నాయాల అవసరం గతంలో కంటే ఇప్పుడు మరింత ముఖ్యమైనదిగా మారిపోయాయి.అధిక ప్రచారం పొందుతున్న సంవాదిని గురించి, అనువాదిని ఏఐ సీఈఓ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇది భారతదేశపు మొట్టమొదటి సిమ్–ఆధారిత, బహుభాషా, స్పామ్–రహిత గ్లోబల్ మెసెంజర్ అని అన్నారు. ఈ ప్లాట్‌ఫామ్, డైనమిక్ చాట్ ఐడీల ద్వారా వినియోగదారులు తమ మొబైల్ నంబర్లను పంచుకోకుండానే వ్యక్తిగత చాట్‌లు, గ్రూప్ చాట్‌లు, ఆడియో కాల్‌లు, వీడియో కాల్‌ల ద్వారా సురక్షితంగా సంభాషించుకోవడానికి వీలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎండ్–టు–ఎండ్ ఎన్‌క్రిప్షన్, డివైస్–బైండింగ్, అధునాతన యాంటీ–స్పామ్ యంత్రాంగాలు దీనిని సైబర్ నేరాలు, మోసాలు, నకిలీ ఖాతాల నుండి సురక్షితంగా ఉంచుతాయని చంద్రశేఖర్ వెల్లడించారు.అనువాదిని ఏఐ అత్యంత ముఖ్యమైన ఫీచర్ గురించి మాట్లాడుతూ, 22 భారతీయ, 37 విదేశీ భాషలలో రియల్–టైమ్ టెక్స్ట్, వాయిస్ అనువాదాన్ని అందిస్తూ, దేశ భాషా వైవిధ్యాన్ని ఒక శక్తివంతమైన డిజిటల్ వారధిగా మారుస్తుందని సీఈఓ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ వివరించారు. ఇది 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుందన్నారు. భద్రత కోసం హైప్డ్ సంవాదినిలో వన్–ట్యాప్ ూూూ అత్యవసర ఫీచర్ కూడా ఉందని, ఇది లైవ్ లొకేషన్‌తో తక్షణ సహాయాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. ఇది ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.హైప్డ్ సంవాదిని ప్రాంతీయ భాషలలో స్థానిక ఉపాధి, ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్, గిగ్ అవకాశాలను అందిస్తూ, యువతకు వారి సొంత వాతావరణంలోనే అవకాశాలను కల్పిస్తుందని చంద్రశేఖర్ వివరించారు. భాషా అభ్యాస మాడ్యూళ్లు, సామాజిక భాగస్వామ్యం, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ గేమ్‌ల వంటి ఫీచర్లు దీనిని కేవలం సమాచార మార్పిడికి మాధ్యమంగానే కాకుండా, భాగస్వామ్యం, అభివృద్ధికి కూడా ఉపయోగపడే ఒక సమగ్ర డిజిటల్ పర్యావరణ వ్యవస్థగా మారుస్తాయని తెలిపారు.దేశీ ఏఐ జెన్‌జెడ్ కీబోర్డ్ గురించి అనువాదిని ఏఐ సీఈఓ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ మాట్లాడుతూ, "ఇది ఒక అధునాతన ఏఐ–ఆధారిత టైపింగ్, ఎక్స్‌ప్రెషన్ ప్లాట్‌ఫామ్. ఇది 22 భారతీయ, 70కి పైగా విదేశీ భాషలలో టైపింగ్, వాయిస్–టు–టెక్స్ట్, తక్షణ అనువాదాన్ని అందిస్తుంది. ఈ కీబోర్డ్ వినియోగదారులకు వారి మాతృభాషలో నిరాటంకమైన, వేగవంతమైన, సమర్థవంతమైన కమ్యూనికేషన్ అనుభవాన్ని అందిస్తుంది." అని తెలిపారు.దేశీ ఏఐ జెన్‌జెడ్ కీబోర్డ్, జెన్‌జెడ్–శైలి స్లాంగ్ షార్ట్‌కట్‌ల వంటి అధునాతన ఫీచర్లను అందిస్తుంది. అధునాతన టైపింగ్ నియంత్రణలు, బహుళ లేఅవుట్‌లకు మద్దతు ఇస్తుంది. యాక్సెంట్‌లు, చిహ్నాలు, కరెన్సీలు దీనిని అత్యంత ఉపయోగకరంగా చేస్తాయి. అంతర్నిర్మిత క్లిప్‌బోర్డ్ మేనేజర్, +×ఖీలు, స్టిక్కర్లు, కస్టమ్ ూ× స్టిక్కర్ల వంటి ఫీచర్లు వినియోగదారు అనుభవాన్ని మరింత ఆకర్షణీయంగా, భావవ్యక్తీకరణకు సహాయపడుతుంది. దీని ఫ్లోటింగ్, పరిమాణాన్ని మార్చుకోగల, పూర్తిగా అనుకూలీకరించదగిన ఇంటర్‌ఫేస్ దీనిని వేగవంతంగా, సరళంగా, యూజర్–ఫ్రెండ్లీగా చేస్తుంది.



# రాహుల్ గాంధీ వర్సెస్ నరేంద్రమోడీ

- మొదటి పేజీ తరువాయి

గ్యాస్ సరఫరా చేయడానికి ఒప్పుకుంది. అమెరికా కూడా ఎటువంటి ఆంక్షలు లేకుండా భారత్ కు ద్వారాలు తెరిచింది. ఒక నాయకుడు బలంగా ఉంటే.. ఏ దేశమైనా సరే సలాం చేస్తుంది. అందుకు మోడీ నాయకత్వం బలమైన ఉదాహరణ.భారత్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైన్యాలలో ఒకటిగా ఉంది. భారత్ వద్ద ఉన్న సైనిక బలాన్ని పరిగణలోకి తీసుకుంటే ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద సైన్యం ఉన్న దేశంగా భారత్ ఉంది. ఆసియాలో చైనా, రష్యా తర్వాత సైనిక సామర్థ్యంపరంగా భారత్ మూడో స్థానంలో ఉంది. భారత్ ఎప్పుడూ కూడా ఇతర దేశాల మీద దాడి చేయలేదు. ప్రతి సందర్భంలోనూ స్నేహపూర్వకమైన వాతావరణాన్ని మాత్రమే కోరుకున్నది. అంతటి పాకిస్తాన్ ఉగ్రవాదులతో జతకట్టి.. ఘోరాలకు పాల్పడితే.. భారత్ ప్రతి సందర్భంలోనూ గట్టి బదులిచ్చింది. పాకిస్తాన్ మినహా.. ఏ దేశం మీద కూడా భారత్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దాడి చేయలేదు.ఇక ఇజ్రాయిల్ దేశంతో భారతదేశానికి బలమైన సంబంధాలు ఉన్నాయి. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ సంబంధాలు మరింతగా బలపడ్డాయి. ఇజ్రాయిల్ ప్రధానమంత్రి భారత నాయకత్వం మీద తన ఆత్మీయతను.. అనుబంధాన్ని బహిరంగంగానే వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీని తనకు ఇష్టమైన స్నేహితుడిగా అభివర్ణించారు. కేవలం ఇజ్రాయిల్ తో మాత్రమే కాకుండా భారత్ ఇరాన్ తో కూడా బలమైన సంబంధాలను కొనసాగిస్తుంది. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ.. భారత్ ఉభయ కుశలోపరి విధానాన్ని కొనసాగించింది. అందువల్లే ఇరాన్ ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండానే మనకు గ్యాస్.. క్రూడ్ ఆయిల్ సరఫరా చేస్తోంది.వాస్తవానికి మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తలు కొనసాగుతున్నప్పటికీ.. రాహుల్ గాంధీ నాయకులు సరెండర్ మోడీ అని విమర్శలు చేసినప్పటికీ.. నరేంద్ర మోడీ తన స్థిరత్వాన్ని కోల్పోలేదు. ఇక్కడ రాజకీయాల కంటే దేశ సామరస్యం.. అభివృద్ధి కోసమే ఆయన కట్టుబడి ఉన్నారు. అందువల్లే ట్రంప్ ఆదేశించినప్పటికీ హర్మజ్ జల సంధిలో భారత్ నౌకలను మోహరించలేదు. అపరమైన నావికాదళ బలమున్నప్పటికీ ట్రంప్ చెప్పినట్టు నరేంద్ర మోడీ చేయలేదు.. ఒక ప్రాంతీయ సంఘర్షణలో ప్రత్యక్ష పాత్ర పోషించడానికి సుముఖత లేదని నరేంద్ర మోడీ తన విధానాల ద్వారా స్పష్టం చేశారు.కొంతమంది నరేంద్ర మోడీ నాయకత్వాన్ని.. భారత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.. కానీ అలాంటివారు తెలుసుకోవాల్సింది ఏంటంటే.. ప్రపంచంలో అస్థిరత ఉంది. అశాంతి కనిపిస్తోంది. ఇంకా అనేక రకాలైన సమస్యలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. అయితే అంతటి కల్లోల ప్రపంచంలో భారత్ ప్రశాంతంగా ఉంది. సురక్షితంగా ఉంది. శాంతియుతంగా ఉంది. ఇలా ఉంటుందని ఎవరైనా ఊహించగలరా.. మిడిల్ ఈస్ట్ దేశాల ప్రజల ఫోన్లకు అక్కడి ప్రభుత్వాల నుంచి మిస్సైల్స్ దాడులు.. డ్రోన్ దాడుల గురించి హెచ్చరికలు వస్తున్నాయి. కానీ భారత్ లో ప్రజలు మాత్రం సినిమాలు.. యూట్యూబ్.. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చూస్తూ ఆనందంగా ఉంటున్నారు. దీనిని బట్టి మోడీ నాయకత్వ పటిమ ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.



# భారీగా పెరగనున్న అసెంబ్లీ స్థానాలు

- మొదటి పేజీ తరువాయి

50 శాతం సీట్లు మేర పెంచాలని కొత్త వ్యూహాన్ని తెరపైకి తెచ్చింది. ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో విపక్షాలు మంగళవారం నాడు భేటీ కానున్నాయి.

**లోక్‌సభ స్థానాలు ఏ రాష్ట్రంలో ఎన్ని..**

50 శాతం మేర లోక్‌సభ సీట్లు పెంపు జరిగితే కనుక ఎక్కువ ప్రయోజనం ఉత్తరప్రదేశ్‌కు కలుగుతుంది. యూపీలో 80 ఉన్న లోక్‌సభ సీట్లు 120 అవుతాయి. ఇందులో 40 సీట్లు మహిళలకు రిజర్వ్ చేయనున్నారు. మహారాష్ట్ర సీట్లు 48 నుండి 72కి పెరుగుతాయి. పశ్చిమ బెంగాల్ 42 నుండి 63కి, బీహార్ 40 నుండి 60కి, ఏపీలో లోక్‌సభ సీట్లు 25 నుంచి 38, తెలంగాణలో 17 నుంచి 26కి చేరతాయి. తమిళనాడులో లోక్‌సభ సీట్ల సంఖ్య 39 నుండి 59కి, మధ్యప్రదేశ్ లోక్‌సభ సీట్లు 29 నుండి 44కి పెరుగుతాయి. చిన్న రాష్ట్రాలలో, అరుణాచల్ ప్రదేశ్, గోవా, మణిపూర్, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల లోక్‌సభ సీట్లు 2 నుండి 3కి పెరగవచ్చు. ప్రస్తుతం ఒక్కో సీటు ఉన్న మిజోరం, నాగాలాండ్, సిక్కిం రాష్ట్రాలకు 2 సీట్లు చొప్పున వచ్చే అవకాశం ఉంది. కేంద్రపాలిత ప్రాంతాలలో ఢిల్లీలో లోక్‌సభ సీట్లు 7 నుండి 11కి, జమ్మూ కాశ్మీర్ సీట్లు 5 నుండి 8కి పెరుగుతాయి. లడఖ్, పుదుచ్చేరి వంటి ఒకే సీటు ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలలో సీట్ల సంఖ్య పెరుగుతుందా లేదా అనే దానిపై ఇంకా స్పష్టత లేదు.

**2029 ఎన్నికల నుంచే మార్పులు చేర్పులు..**

2023 సెప్టెంబరులో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రకారం, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు 2034 నుండి అమల్లోకి రావాలి. రాజ్యాంగంలోని అధికరణలు 170(3), 81(3) నిబంధనల మేరకు, 2026 తర్వాత వెలువడే జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. అయితే, తాజా పరిణామాల ప్రకారం 2027 మార్చి 1 నాటికి జనగణన ప్రక్రియ పూర్తి కానుంది. వెంటనే నియోజకవర్గాల పునర్విభజనను చేపట్టే అవకాశం ఉంది. తద్వారా రిజర్వేషన్ల అమలును అనుకున్నదానికంటే ముందే పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నాలను ప్రారంభించింది.

# భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత..

- మొదటి పేజీ తరువాయి

వెల్లడించారు.ఆ నౌకలు సురక్షితంగా మన పోర్టులకు చేరేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా అక్కడి నుంచి 3.54 లక్షల మంది భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చామని అన్నారు. ఈ దాడుల్లో కొంతమంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారని సభకు తెలిపారు. గల్ఫ్ దేశాలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు. సమస్యలకు చర్చలు, సంప్రదింపులే ఏకైక పరిష్కారమని ప్రధాని మోదీ అన్నారు.

# తెలంగాణ కేబినెట్‌లో ఒకరిద్దరు మంత్రులు ఔట్..

- మొదటి పేజీ తరువాయి



పార్టీ హైకమాండ్ సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది. అందుకు ఆ నేతలు కూడా సానుకూలంగానే అంగీకరించినట్లు హస్తం పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసిన తర్వాత మంత్రులను తప్పించడంతోపాటు.. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న మరో 2 మంత్రి పదవులను కూడా భర్తీ చేసేందుకు ముహూర్తం ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది.అయితే మంత్రి వర్గంలో మార్పులు, చేర్పులు చేసేందుకు ఆయా జిల్లాల ప్రాతినిథ్యం, సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకుని చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావిస్తోంది. కేబినెట్ విస్తరణపై పార్టీలో అంతర్గత వివాదాలు రాకుండా ఉండేందుకు పక్కాగా ప్రణాళికలు చేస్తోంది. తప్పించిన మంత్రుల స్థానాలను అదే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలతోనే భర్తీ చేయాలనే నిర్ణయించినట్లు సమాచారంఇక మంత్రి పదవుల నుంచి తప్పించిన వారు.. అవమానంగా భావించకుండా ఉండేందుకు.. వారికి ఉన్నత పదవులు ఇచ్చి హైకమాండ్ భావిస్తున్నట్టు చర్చ జరుగుతోంది. అలాంటి వారికి పార్టీలో కీలకమైన, గౌరవప్రదమైన సీడబ్ల్యూసీ, ఏఐసీసీ పదవులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇక మంత్రివర్గ విస్తరణలో బీసీ, ఎస్టీ వర్గాలకు ప్రాధాన్యం కల్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది.ఇందులో భాగంగానే బీసీల్లో సంఖ్యాబలం ఎక్కువ ఉన్న మున్నూరు కాపులు, ఎస్టీల్లో ఎక్కువ జనాభా ఉన్న లంబాడీలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు కాంగ్రెస్ నేతల్లో తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఈసారి శాసనమండలి నుంచి బీసీ సామాజికవర్గానికి చెందిన ఓ నేతకు కూడా మంత్రి పదవి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. ఆ నేతకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చే సమయంలోనే మంత్రి పదవి ఇస్తామని స్వయంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చినట్లు సమాచారం.కేబినెట్‌లో మార్పుల సందర్భంగానే చీఫ్ విప్, డిప్యూటీ స్పీకర్ పదవులను కూడా భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. ఇందులో భాగంగానే అసెంబ్లీ, మండలి విప్‌ల నియామకాలు ఇటీవలె చేపట్టినా.. చీఫ్ విప్ నియామకాలను మాత్రం వాయిదా వేసినట్లు చర్చ జరుగుతోంది. మంత్రి పదవి రాని సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు కేబినెట్ హోదా ఉండే చీఫ్ విప్ పదవి ఇవ్వాలని భావిస్తున్నారు.డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్‌కు డిప్యూటీ స్పీకర్ పదవిని ఇస్తున్నట్టు గతేడాది జూన్‌లో ప్రకటించగా.. తనకు ఆ పదవి ఇష్టం లేదని.. మంత్రి పదవి కావాలని ఆయన కాంగ్రెస్ పెద్దలకు తేల్చి చెప్పేశారు. దీంతో ఇంతవరకు కూడా డిప్యూటీ స్పీకర్ నియామకం జరగలేదు. చీఫ్ విప్, డిప్యూటీ స్పీకర్ పదవులకు కేబినెట్ హోదా ఉండటంతో మంత్రివర్గ విస్తరణ సందర్భంగా వీటిని కూడా భర్తీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది.

# కిలోమీటర్ల మేర బారులు తీరిన ఆటోలు

- మొదటి పేజీ తరువాయి



కావాలనే 'నో స్టాక్' బోర్డులు పెడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇంధన కొరతపై ప్రభుత్వం నుండి ఎటువంటి అధికారిక ప్రకటన లేదా నియంత్రణ చర్యలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజల ఇబ్బందులు: వాహనాల్లో పెట్రోల్ లేక ఆఫీసులకు, పనులకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెరిచి ఉన్న కొన్ని బంకుల వద్ద వాహనదారుల రద్దీ విపరీతంగా పెరిగింది.హైదరాబాద్ లో ఎల్‌పీజీ గ్యాస్ కొరత పెరుగుతోంది. మంగళవారం లక్డీకాపూల్ ప్రాంతంలో గ్యాస్ కోసం ఆటోలు కిలోమీటర్ల మేర క్యూ కట్టడం పరిస్థితి తీవ్రతకు నిదర్శనం. ఏజీ ఆఫీస్ నుండి మొదలై లక్డీకాపూల్‌లోని భారత్ పెట్రోల్ బంక్ వరకు సుమారు 300 ఆటోలు గ్యాస్ కోసం వరుసలో నిలబడ్డాయి. గ్యాస్ నింపుకోవడానికి ఒక్కో ఆటో డ్రైవర్ దాదాపు రెండు గంటల పాటు వేచి చూడాల్సి వస్తోంది.మరోవైపు, గ్యాస్ కొరతను సాకుగా చూపుతూ కొన్ని పెట్రోల్ బంకులు ఇష్టానుసారంగా ధరలు పెంచుతుండటంతో ఆటో డ్రైవర్లు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక పక్క అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండటంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉండటం, మరోపక్క వందలాది ఆటోలు రోడ్డుపై క్యూ కట్టడంతో లక్డీకాపూల్ జంక్షన్‌లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యుద్ధం కారణంగా సరఫరా దెబ్బతిందని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో తమ ఆకలి మంటలను ఎవరు తీరుస్తారని ఆటో కార్మికులు ప్రశ్నిస్తున్నారు.



# ఎండల్లో చలచల్లగా ఉంచే డ్రింక్స్

వేసవి తాపం నుంచి శరీరాన్ని కాపాడుకోవడానికి చాలా మంది నీటి శాతం ఎక్కువగా ఉండే కాలానుగుణ పండ్లు, ఆకుకూరలను తింటారు. అంతేకాకుండా కొన్ని పానీయాలను తీసుకోవడం ద్వారా కూడా వేసవి అలసటను కూడా తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. వేసవిలో తీవ్రమైన వేడి కారణంగా డీహైడ్రేషన్, అలసట, నీరసం, ఒళ్ళు నొప్పులు, వడదెబ్బ, జీర్ణ సమస్యలతో సహా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అందువల్ల ఈ సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అదనపు శ్రద్ధ వహించాలి. కాబట్టి ఈ సమస్యల నుంచి శరీరాన్ని కాపాడుకోవడానికి చాలా మంది నీటి శాతం ఎక్కువగా ఉండే కాలానుగుణ పండ్లు, ఆకుకూరలను తింటారు. అంతేకాకుండా కొన్ని పానీయాలను తీసుకోవడం ద్వారా కూడా వేసవి అలసటను కూడా తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. వేసవిలో దాహాన్ని తీర్చడానికి నిమ్మ షర్బత్ ఒక మంచి మార్గం. దీనిలోని విటమిన్ సి, ఎలక్ట్రోలైట్లు తక్షణ శక్తిని అందించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా పచ్చి మామిడితో చేసిన ఆమ్ పన్నాను కూడా తీసుకోవచ్చు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని చల్లబరచడమే కాకుండా వడదెబ్బ నుంచి రక్షించడంలో కూడా సహాయపడతాయి. వేసవిలో శరీరాన్ని చల్లబరచడానికి పుదీనా, దోసకాయతో చేసిన పానీయం తాగడం ఉత్తమం. ఈ రెండింటిలోనూ నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరాన్ని ఎక్కువ సేపు హైడ్రేటెడ్‌గా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది శరీరానికి పోషణను అందించడమే కాకుండా వేడి నుంచి ఉపశమనాన్ని కూడా ఇస్తుంది. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక ముఖ్యమైన మూలకాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి. కాబట్టి వేసవిలో రోజుకు ఒకసారి కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల శక్తి స్థాయిలను కాపాడుకోవడానికి సహాయపడుతుంది.వేసవి కాలంలో అత్యంత ప్రజాదరణ పొందిన పానీయాలలో చెరకు రసం ఒకటి. ఇందులో గ్లూకోజ్, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ వంటి అనేక ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి.ఈ వేసవిలో మజ్జిగ తాగడం కూడా చాలా మంచిది. ఇది కడుపుకు చల్లదనాన్ని, తాజాదనాన్ని ఇస్తుంది. మజ్జిగ శరీరాన్ని చల్లబరచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఎసిడిటీ నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వేసవిలో అత్యంత ముఖ్యమైన విషయం పుష్కలంగా నీళ్లు తాగడం మంచిది. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ప్రతిరోజూ సుమారు రెండున్నర నుంచి మూడు లీటర్ల నీళ్లు తాగాలి. శారీరక శ్రమ చేసేవారు ఇంకా ఎక్కువ నీళ్లు తాగాల్సి ఉంటుంది.

# చెరుకు, పుచ్చకాయ రసం.. సమ్మర్‌లో ఆరోగ్యానికి ఏది మంచిది..?



వేసవి కాలం తన ప్రతాపాన్ని చూపిస్తోంది. శరీరంలోని నీటి శాతం తగ్గిపోకుండా ఉండాలంటే కేవలం నీళ్లు తాగితే సరిపోదు, సరైన పోషకాలు కూడా అందాలి. మార్కెట్లో అందరికీ అందుబాటులో ఉండే చెరకు రసం తక్షణ శక్తిని ఇస్తుందా..? లేక 90శాతం నీటి శాతం ఉండే పుచ్చకాయ రసం దాహాన్ని తీరుస్తుందా? భానుడు భగభగమంటున్నాడు. మార్చి నెలలోనే ఎండలు ముదురుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. శరీరంలోని నీటి శాతం తగ్గిపోకుండా కాపాడుకోవడానికి పానీయాల అవసరం పెరిగింది. అయితే మార్కెట్లో దొరికే కృత్రిమ కూల్ డ్రింక్స్ కంటే, పోషకాలు నిండిన సహజ రసాల వైపు మొగ్గు చూపాలని నిపుణులు సూచిస్తున్నారు. అందులో చెరుకు రసం, పుచ్చకాయ రసం బెస్ట్ అని చెప్పాలి.చెరకు రసం: ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రకారం.. చెరకు రసంలో సహజ చక్కెరలు, ఎలక్ట్రోలైట్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఎండలో తిరిగి అలసిపోయిన వారికి ఇది ఎనర్జీ బూస్టర్‌లా పనిచేస్తుంది. పరిశోధనల ప్రకారం.. చెరకు రసాన్ని 35 నుండి 15 డిగ్రీల సెల్సియస్‌కు చల్లబరచి తాగడం వల్ల అందులోని పోషకాలు దెబ్బతినకుండా శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయి. ఇందులోని పీచు పదార్థం వేసవిలో మందగించే జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. పుచ్చకాయ రసం: కేవలం నీటి శాతం ఆధారంగా చూస్తే, పుచ్చకాయ రసం వేసవిలో అత్యంత అద్భుతమైన పానీయం. ఇందులో దాదాపు 90శాతం నీరు ఉంటుంది. విటమిన్ ఎ, సి మరియు లైకోపీన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఇందులో ఉంటాయి. శరీరానికి తేమను అందించి, దాహాన్ని తీర్చడంలో పుచ్చకాయ రసం ముందుంటుంది. ఇది వాపును తగ్గించి, చర్మ సౌందర్యానికి, గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఏది ఎంచుకోవాలి?: మీరు చేసే పనిని బట్టి ఎంపిక ఉండాలని న్యూట్రియెంట్స్ జర్నల్ పేర్కొంటోంది. ఎండలో శ్రమించే కార్మికులు లేదా ప్రయాణికులకు కోల్పోయిన శక్తిని తిరిగి పొందడానికి చెరకు రసం ఉత్తమం. అధిక వేడి వల్ల ఒంట్లో నీరు తగ్గిపోయినట్లు అనిపిస్తే, తక్షణ హైడ్రేషన్ కోసం పుచ్చకాయ రసం బెస్ట్ ఛాయిస్. నిపుణుల సూచనలు: రసాన్ని తీసే విధానం వల్ల పోషకాలు దెబ్బతినకుండా ఉంటాయి. అయితే రసం తీసేటప్పుడు ఉపయోగించే నీటి నాణ్యత, పరిశుభ్రత చాలా ముఖ్యం. తక్షణ దాహం తీర్చుకోవడానికి ఎప్పుడూ శుభ్రమైన తాగునీటిని వెంట ఉంచుకోవాలి.

# రాత్రి నిద్ర లేక ఇబ్బందిపడుతున్నారా?



చాలా మహిళలు రాత్రి సమయానికి పడుకున్నా సరిగా నిద్ర పట్టక ఇబ్బంది పడుతున్నారు. నిద్రలోకి వెళ్లిన తర్వాత కూడా మధ్యలో మెలకువ రావడం సాధారణమైపోయింది. జీవనశైలి మార్పులు, మానసిక ఒత్తిడి, ఆందోళనలతో పాటు హార్మోన్ల అసమతుల్యత కూడా దీనికి ముఖ్య కారణాలు. ఇటీవల కాలంలో చాలా మందికి రాత్రిపూట నిద్రపట్టదు. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్య చాలా మందిలో కనిపిస్తోంది. దీనికి జీవనశైలి మార్పులు, ఒత్తిడి, ఆందోళనలతో పాటు హార్మోన్ల అసమతుల్యత కూడా ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. మహిళల శరీరం పురుషులతో పోలిస్తే ప్రత్యేకంగా ఉంటుంది. నెలసరి, గర్భధారణ, మెనోపాజ్ వంటి దశల్లో హార్మోన్ల మార్పులు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా ఈస్ట్రోజన్, ప్రొజెస్టరాన్ స్థాయిల్లో వచ్చే మార్పులు నిద్రపై ప్రభావం చూపుతాయి. ఈస్ట్రోజన్ నిద్రకు సహాయపడే సెరటోనిన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను కూడా నియంత్రిస్తుంది. కానీ, నెలసరి లేదా మెనోపాజ్ సమయంలో దీని స్థాయి తగ్గితే వేడి అలికిడి, చెమటలు పెరిగి నిద్ర భంగం కలుగుతుంది. ప్రొజెస్టరాన్ మెదడును ప్రశాంతంగా ఉంచే హార్మోన్. లూటియల్ దశలో, గర్భధారణ సమయంలో ఇది ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆ సమయంలో ఎక్కువగా నిద్రగా అనిపిస్తుంది. కానీ నెలసరి ముందు, ప్రసవం తర్వాత దీని స్థాయి తగ్గిపోతే నిద్రలేమి సమస్య వస్తుంది. మెలటోనిన్ నిద్రను నియంత్రించే ప్రధాన హార్మోన్. ఇది మన జీవ గడియారం (సర్కేడియన్ రిథమ్)ను క్రమబద్ధం చేస్తుంది. నిద్ర సమయాలు క్రమంగా పాటించకపోతే దీని ఉత్పత్తి తగ్గి నిద్ర సమస్యలు వస్తాయి. కార్టిసాల్ ఒత్తిడికి సంబంధించిన హార్మోన్. ఇది రాత్రివేళల్లో తగ్గాలి. కానీ ఒత్తిడి ఎక్కువైతే ఇది పెరిగి నిద్రను దెబ్బతీస్తుంది.టెస్టోస్టెరాన్ మహిళల్లో కూడా ఉంటుంది. ఇది నిద్రలోని రెమ్ దశలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. దీని లోపం కూడా నిద్రాభంగానికి దారితీస్తుంది.థైరాయిడ్ హార్మోన్ జీవక్రియను ప్రభావితం చేస్తుంది. ఇందులో మార్పులు వచ్చినా నిద్రపై ప్రభావం పడుతుంది.నిజానికి నిద్ర, హార్మోన్లు పరస్పరం అనుసంధానంగా ఉంటాయి. ఒకటి సరిగ్గా లేకపోతే మరొకటి ప్రభావితమవుతుంది. కాబట్టి కొన్ని అలవాట్లు మార్చుకోవడం అవసరం.ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవాలి. ధ్యానం, యోగా, వ్యాయామం చేయాలి. నిద్రకు గంట ముందు మొబైల్, టీవీ వాడకం మానేయాలి.సాయంత్రం తర్వాత టీ, కాఫీ తగ్గించాలి.మెగ్నీషియం ఉన్న ఆకుకూరలు, నట్స్, గింజలు తీసుకోవాలి.పడకగదిని చల్లగా ఉంచుకోవాలి. ఇన్ని పాటించినా నిద్ర సమస్య కొనసాగితే, వైద్యుల సలహాతో మెలటోనిన్ సప్లిమెంట్లు లేదా అవసరమైన చికిత్సలు తీసుకోవచ్చు.

# ఒంట్లోకి వెళ్తే ఆరోగ్యానికి దివ్యౌషధాలు!





తక్కువ ధరలో లభించే కొత్తిమీర ఆహారం రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. కొత్తిమీరలో విటమిన్లు ఎ, సి, కె, ఖనిజాలు, పీచుపదార్థం పుష్కలంగా ఉంటాయి. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. ఆహారానికి రుచిని, సువాసనను పెంచడంలో కొత్తిమీరకు మించిన ఆప్షన్ లేదు. తక్కువ ధరలో లభించే ఈ ఆకుకూర ఆహారం రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. కొత్తిమీరలో విటమిన్లు ఎ, సి, కె, ఖనిజాలు, పీచుపదార్థం పుష్కలంగా ఉంటాయి. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల మైగ్రేన్లు, తలనొప్పులు, థైరాయిడ్, మధుమేహం, కొలెస్ట్రాల్, అజీర్ణం, హార్మోన్ల అసమతుల్యత వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అనేక వ్యాధులను నయం చేయడంలోనూ కొత్తిమీర సహాయపడుతుంది.మధుమేహంతో బాధపడేవారికి కొత్తిమీర ఔషధం లాంటిది. దీని ఆకుల్లో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో చురుకైన పాత్ర పోషించే ప్రత్యేక సహజ ఎంజైమ్‌లు ఉంటాయి. ఇందులో సహజ పీచుపదార్థం పుష్కలంగా ఉంటుంది. ఇది ఆహారాన్ని నెమ్మదిగా జీర్ణం చేసి, చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నివారిస్తుంది. మీరు కావాలనుకుంటే, కొత్తిమీర ఆకులను రాత్రంతా నీటిలో నానబెట్టి ఆ నీటిని ఉదయాన్నే తాగవచ్చు. కొత్తిమీరలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి వ్యాధులతో పోరాడే శక్తిని ఇస్తాయి. ఇవి హానికరమైన సూక్ష్మజీవులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడటానికి శరీరానికి సహాయపడతాయి. ఇది శరీర కణాలకు నష్టం జరగకుండా నివారిస్తుంది. దీంతో చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉంచుతుంది.కడుపులో పైత్యరసం లేదా ఆమ్లత్వం పెరిగితే దాని ప్రత్యక్ష ప్రభావం ముఖంపై కనిపిస్తుంది. దీనివల్ల మొటిమలు, దద్దుర్లు వంటి సమస్యలు వస్తాయి. కొత్తిమీర ఆకులకు చల్లదనాన్నిచ్చే గుణం ఉన్నందున అవి శరీరంలోని అధిక ఆమ్లాన్ని, పైత్యరసాన్ని శాంతపరుస్తాయి. ఇది శరీరాన్ని లోపలి నుంచి శుభ్రపరుస్తుంది. చర్మాన్ని కాంతివంతంగా చేస్తుంది. ముఖంపై ఉన్న మచ్చలను తొలగిస్తుంది.కొత్తిమీరలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణ వ్యవస్థను బలంగా, కడుపును తేలికగా ఉంచుకోవాలనుకుంటే మీ రోజువారీ ఆహారంలో కొద్దిగా కొత్తిమీరను చేర్చుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. కొత్తిమీర సహజ మూత్రవర్ధకంగా పనిచేసి, శరీరం నుంచి అదనపు సోడియంను బయటకు పంపడానికి సహాయపడుతుంది. ఇది రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం కొత్తిమీరను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించవచ్చని తేలింది. కొత్తిమీర ఆకులు చర్మానికి, జుట్టుకు చాలా మేలు చేస్తాయని భావిస్తారు. వీటిలో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు జుట్టును ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి కాపాడతాయి. జుట్టు రాలడాన్ని నివారిస్తాయి. జుట్టును బలోపేతం చేయడానికి సహాయపడతాయి.



## వరుస ఫ్లాప్స్ తర్వాత స్పీడ్ పెంచిన నితిన్... మూడు కొత్త ప్రాజెక్టులతో సక్సెస్ ట్రాక్‌పైకి

టాలీవుడ్ హీరో నితిన్ ప్రస్తుతం తన కెరీర్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న ఆయన, గత కొన్నేళ్లుగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయారు. 'చెక్', 'రంగ్ దే', 'మ్యాస్ట్రో', 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు ప్రేక్షకులను నిరాశపరచగా, గతేడాది విడుదలైన 'తమ్ముడు', 'రాబిన్‌హుడ్' సినిమాలు కూడా డిజాస్టర్లుగా మారి ఆయన మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ఈ పరిస్థితుల్లో రూట్ మార్చిన నితిన్, కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. విభిన్న కాన్సెప్ట్‌లతో సినిమాలు తెరకెక్కించే ఆనంద్, నితిన్ కోసం ఒక కొత్త తరహా కథను సిద్ధం చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి ఆసక్తి నెలకొంది. ఇంతలోనే నితిన్ మరో రెండు క్రేజీ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. అందులో ఒకటి 'ఆయ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు అంజి చెప్పిన కథ. ఈ చిత్రాన్ని నితిన్ తన సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. జూలై నుంచి షూటింగ్ ప్రారంభించి, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇదే కాకుండా, మరో ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయడానికి కూడా నితిన్ సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే నెలలో వెలువడే అవకాశం ఉంది. నితిన్ 2002లో తేజ దర్శకత్వంలో వచ్చిన 'జయం' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్ననితిన్ ఆ తర్వాత 'దిల్', 'సై' సినిమాలతో యూత్‌కు దగ్గరయ్యారు. అయితే మధ్యలో వరుస ఫ్లాప్స్‌తో సతమతమవుతున్న సమయంలో 2012లో వచ్చిన 'ఇష్క్' ఆయన కెరీర్‌కు మళ్లీ ఊపిరి పోసింది. అదే ఊపులో 'గుండె జారి గల్లంతయ్యిందే', 'హార్ట్ ఎటాక్', 'అ ఆ', 'భీష్మ' వంటి విజయాలతో బాక్సాఫీస్ వద్ద తన స్థాయిని నిరూపించారు. ముఖ్యంగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన 'అ ఆ' నితిన్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచింది. అలాగే 'భీష్మ' కూడా ఆయనకు పెద్ద హిట్‌గా నిలిచింది. అయితే ఆ తర్వాత వచ్చిన చిత్రాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో, ఈసారి కథల ఎంపికలో నితిన్ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.





## ఇది సినిమా కాదు.. ప్రేక్షకుల సహనానికి పరీక్ష.. 'ధురంధర్ 2'పై నటి రమ్య విమర్శలు!

బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ హీరోగా వచ్చిన 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తున్నప్పటికీ మరోవైపు విమర్శలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా అధికార పార్టీ బీజేపీ ప్రచార చిత్రమని ఇప్పటికే పలువురు ప్రముఖులతో పాటు నటులు ప్రకాశ్ రాజ్, మలయాళ దర్శకుడు దేవదత్ షాజీ తదితరులు ఈ సినిమా ఉద్దేశిస్తూ పరోక్షంగా కామెంట్లు చేశారు. అయితే తాజాగా కన్నడ నటి, మాజీ ఎంపీ రమ్య కూడా స్పందిస్తూ.. ఈ సినిమాపై విమర్శలు గుప్పించారు. రమ్య ఎక్స్ వేదికగా ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ఇప్పుడే 'ధురంధర్ 2' చూశాను.. బాబోయ్.. ఎంతో కంటెంట్ ఉన్న ఒక కథను ప్రేక్షకుల సహనానికి పరీక్షగా ఎలా మార్చాలో ఈ సినిమా ద్వారా నేర్చుకోవచ్చు. ఈ సినిమా చూస్తుంటే అసలు ముగింపు లేని ఒక బోరింగ్ సబ్జెక్ట్ చదువుతున్నట్లు ఉంది. ఒకానొక దశలో మన మెదడు పనిచేయడం ఆగిపోయి, స్క్రీన్ మీద జరుగుతున్న ఘోరాన్ని చూసి విరక్తితో నవ్వొస్తుంది. మీకు నిజంగా ఈ సినిమా చూడాలని ఉంటే, దయచేసి థియేటర్‌కు వెళ్లి మీ సమయాన్ని, డబ్బును వృధా చేసుకోవద్దు. ఇది కేవలం ఓటీటీలో చూస్తూ, మధ్యలో ఫోన్ స్క్రోల్ చేస్తూ, అసలు నా జీవితం ఎటు వెళ్తోంది? అని ప్రశ్నించుకోవడానికి పనికొచ్చే సినిమా మాత్రమే. దర్శకత్వం, డైలాగులు, ఎడిటింగ్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, యాక్టింగ్.. ఇలా అన్నీ కూడా చాలా నాసిరకంగా ఉన్నాయి. మార్చి 19న రిలీజ్ డేట్ ఉందని వీరికి ఎవరూ చెప్పలేదా? లేక అంతా చెత్తగా ఉందని తెలిసినా "పర్లేదులే.. పంపించేయండి" అని రిలీజ్ చేసేశారా? అనిపిస్తుంది. 'ధురంధర్' మొదటి భాగం చూస్తున్నప్పుడు థియేటర్లో ఈలలు, చప్పట్లు, ఒక రకమైన ఎనర్జీ ఉండేవి. కానీ సెకండ్ పార్ట్‌లో ప్రేక్షకులు అస్సలు కనెక్ట్ అవ్వలేదు. థియేటర్ అంతా ఒక రకమైన నిరాశ స్పష్టంగా కనిపిస్తోంది. ఇక రణవీర్ సింగ్ ఈ సినిమాను తన భుజాలపై మోశారు అని అంటున్న వారికి నాదొక ప్రశ్న.. ఆయన అసలు ఏం మోశాడు? నాకు అక్కడ కేవలం ఆయన జుట్టు మాత్రమే కనిపించింది. మొదటి భాగంలో ఆ జుట్టుకు ఒక పర్సనాలిటీ, ఒక క్యారెక్టర్ ఉండేది. కానీ ఇందులో అది ప్రతి సీన్‌ను అడ్డుకుంటూ పిచ్చిగా ఉంది. బహుశా ఆ జుట్టుకు 'బెస్ట్ సపోర్టింగ్ రోల్' నామినేషన్ ఇవ్వాలేమో. సినిమాలో హింస గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఇది సినిమా లాగా లేదు..




## ఆకట్టుకుంటున్న బ్యాండ్ మేళం ట్రైలర్

కోర్టు చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న రోషన్, శ్రీదేవి తాజాగా బ్యాండ్ మేళం అనే చిత్రంలో జంటగా నటించారు. ఈ సినిమాను మార్చి 26న విడుదల చేయనున్నారు.దాంతో ఈరోజు ఉదయం చిరంజీవి గారి చేతుల మీదుగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇది ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్‌లో గ్రామీణ నేపథ్యంలో సాగే కథను వినోదాత్మక సన్నివేశాలతో ఆసక్తికరంగా చూపించారు. రోషన్ తన నటనతో మెప్పించగా, శ్రీదేవి నటన, అందంతో ఆకట్టుకుంది. ట్రైలర్‌లో కామెడీ, ఎమోషన్, ప్రేమ అంశాలు సమానంగా కనిపించాయి. ఈ చిత్రానికి సతీష్ జవ్వాజి దర్శకత్వం వహించగా, ప్రముఖ కథ రచయిత కోన వెంకట్ నిర్మించారు. ఈ ట్రైలర్‌ను ప్రజెంట్ చేసిన విధానం, ఇందులో వచ్చిన నేపథ్య సంగీతం అన్నీ కలగలిపి ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలను రేకెత్తిస్తున్నాయి. మరి కోర్టు మూవీతో మంచి సక్సెస్ అందుకున్న ఈ జంట 'బ్యాండ్ మేళం'తో కూడా అదే ఇంపాక్ట్‌ను చూపిస్తుందేమో చూడాలి. ఈ చిత్రాన్ని మొదట మార్చి 13న విడుదల చేయాలని అనుకున్నారు. అందుకు అనుగుణంగా పెద్ద ఎత్తున ప్రచారాలను కూడా నిర్వహించారు. కానీ సడన్గా పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కిన ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాన్ని మార్చి 19న విడుదల చేయనున్నట్లు ప్రకటించడంతో ఈ మూవీ బృందం వెనక్కు తగ్గి సినిమా విడుదలను పోస్ట్ పోన్ చేసుకుంది. అలా దాదాపు ఈ సినిమా మొదట అనుకున్న దానికంటే రెండు వారాలు ఆలస్యంగా విడుదల అవుతుంది. దానితో ఈ మూవీ బృందం వారు ఈ రెండు వారాల్లో కూడా ప్రమోషన్లను గట్టిగానే నిర్వహించారు. అది కూడా ఈ సినిమాకు కాస్త ప్లస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## త్వరలో పెళ్లి? మొహమాటమే లేదన్న హీరో

ఇప్పటివరకు తేజ సజ్జను హీరోగానే చూశాం.. కానీ త్వరలో అతడిని ఓ హోస్ట్‌గానూ చూడబోతున్నాం. బాలీవుడ్‌లో వచ్చిన ద ట్రైటర్ షో త్వరలోనే తెలుగులోనూ రానుంది. సెలబ్రిటీలు పాల్గొనే ఈ షోకి తేజ సజ్జా వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నాడు. ఈ విషయాన్ని అమెజాన్ ప్రైమ్ అధికారికంగా వెల్లడించింది.

మొహమాటం లేదు

ఇదిలా ఉంటే తాజాగా ఓ ఈవెంట్‌లో తేజ సజ్జా పెళ్లి వార్తలపై స్పందించాడు. త్వరలోనే నా పెళ్లి జరుగుతుందని ప్రచారం చేస్తున్నారు. అందులో నిజం లేదు. ఏదైనా ఉంటే నేనే చెప్తాను. ఒకవేళ పెళ్లి చేసుకుంటే నిర్మొహమాటంగా సిల్వర్ జ్యువెలరీ వేసుకుని మరీ ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తాను. ఇకపోతే ఇక్కడ స్వయంవరం జరగడంలేదు, కాబట్టి నా పెళ్లి గురించి చర్చ వద్దు అని చెప్పాడు.

టాలీవుడ్‌లో పెళ్లి సందడి

కాగా ఈ ఏడాది ప్రారంభంలోనే పలువురు సెలబ్రిటీలు పెళ్లిపీటలెక్కారు. విజయ్ దేవరకొండ– రష్మిక మందన్నా ఫిబ్రవరి 26న వివాహం చేసుకున్నారు. అల్లు అర్జున్ సోదరుడు, హీరో శిరీష్ మార్చి 6న పెళ్లి చేసుకున్నాడు. కొంతంకాలంగా ప్రేమలో ఉన్న నయనికా రెడ్డి మెడలో మూడు ముళ్లు వేశాడు. తాజాగా బిగ్‌బాస్ బ్యూటీ పునర్నవి భూపాలం కూడా వైవాహిక బంధంలో అడుగుపెట్టింది. అటు బెల్లంకొండ శ్రీనివాస్ కూడా ఇటీవలే తనకు కాబోయే భార్యను పరిచయం చేశాడు.



## ఓటీటీలో చూడకపోతే చాలా మిస్ అయినట్టే



కొంతమంది స్టార్ హీరోలు నటించిన సినిమాలతో పోలిస్తే పెద్దగా అంచనాలు లేని చిన్న సినిమాలు ఈ మధ్యకాలంలో ఓటీటీలో పెద్ద స్థాయిలో ఇంపాక్ట్ చూపిస్తున్నాయి.ఓ లేడీ ఓరియంటెడ్ చిత్రం ప్రస్తుతం డిజిటల్ ప్లాట్ ఫామ్ లో అద్భుతమైన రికార్డులను సొంతం చేసుకుంటుంది. ఇంతకు ఆ సినిమా ఏది అనుకుంటున్నారా? ఆ చిత్రం పేరు మేడ్ ఇన్ కొరియా. ఇందులో 'ఓజీ' బ్యూటీ ప్రియాంక అరుల్ మోహన్ ప్రధాన పాత్రలో నటించింది. ఈ ముద్దుగుమ్మ నటించిన మొదటి లేడీ ఓరియంటెడ్ చిత్రం ఇదే కావడం విశేషం. ఇందులోని ఈమె నటనకు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ సినిమా థియేటర్లలో కాకుండా నేరుగా నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ తమిళ చిత్రం 2026 మార్చి 12 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది. చిన్నప్పటి నుండి కొరియా వెళ్లాలని ఎంతో ఆశ ఉన్న అమ్మాయి ఒక అబ్బాయితో ప్రేమలో పడుతుంది. కొరియా వెళ్ళాక అతడు మోసం చేశాడని తెలుసుకొని బాధపడి, ఆ తర్వాత తనకు నచ్చిన దేశంలో ఎలా జీవితాన్ని ముందుకు సాగించింది అనే పాయింట్ తో ఈ చిత్రం ముందుకు సాగుతుంది. చాలా సింపుల్ స్టోరీ లైన్ అయినా కూడా ఈ చిత్రాన్ని దర్శకుడు కార్తీక్ అద్భుతంగా డీల్ చేశాడు. చాలామంది దీనిపై మంచి ఫీల్ గుడ్ చిత్రమని ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ చిత్రానికి జనాల నుండి మంచి రెస్పాన్స్ వస్తుండడంతో 'నెట్‌ఫ్లిక్స్'లో ఈ మూవీ ఇండియాలో నెంబర్ 1 స్థానంలో ట్రెండ్ అవుతుంది. ఈ మధ్యకాలంలో భారీ క్రేజ్ ఉన్న సినిమాల ఓటీటీ ఎంట్రీ లేకపోవడంతో మరికొంత కాలం పాటు ఈ సినిమా ఇంపాక్ట్ ఇలాగే కొనసాగుతుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు.

## బిజినెస్

### ప్రీమియర పెట్రోల్ ధర పెంపు



ప్రీమియం పెట్రోల్ ధరలను పెట్రోలియం సంస్థలు పెంచాయి. పవర్ పెట్రోల్ ధరను లీటర్‌కు రెండు రూపాయిలను పెంచినట్లు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) ప్రకటించింది. అలాగే, బిపిసిఎల్ స్పీడ్, ఐఓసిఎల్ ఎక్స్‌పి95 వంటి ప్రీమియం పెట్రోల్ ధరలను ఆయా సంస్థలు పెంచాయి. ప్రాంతాన్ని బట్టి లీటరుకు రూ.2.09 నుంచి రూ.2.35 వరకూ ఈ ప్రీమియం పెట్రోల్ ధరను పెంచాయి. శుక్రవారం నుంచే పెరిగిన ధరలు అమల్లోకి వచ్చాయి. సాధారణ పెట్రోల్ ధరల్లో మార్పు లేనట్లు తెలిపింది. అలాగే, ఇండిస్టియల్ డీజిల్ ధర లీటర్‌పై రూ.22 పెరిగింది. సాధారణ డీజిల్ ధరలు యథాతథంగా ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో మూడు రకాలుగా పెట్రోల్ లభిస్తోంది. ఒకటి సాధారణ పెట్రోల్, మరొకటి ప్రీమియం. మూడోది హై ఆక్టేన్ ప్రీమియం. మెరుగైన ఇంజిన్ పనితీరు, మైలేజ్ కోసం వాహనాల్లో ప్రీమియం పెట్రోల్‌ను ఉపయోగిస్తారు. ప్రస్తుత ధరల పెంపు హై-ఆక్టేన్, ప్రీమియం పెట్రోల్ వాడే వినియోగదారులను ప్రభావితం చేస్తుంది. అయితే 'ముడిచమురు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదు. అదనపు నిల్వలు కూడా మార్గమధ్యంలో ఉన్నాయి. అధికారిక అప్‌డేట్లను విశ్వసించండి' అనిహెచ్‌పిసిఎల్ ప్రకటనలో తెలిపింది.

### టాటా మోటార్స్ కార్ల ధరల పెంపు

TATA

ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ 2026 ఏప్రిల్ 1 నుండి తన ప్యాసింజర్ వాహనాల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. రూపాయి అమాంతం పతనం, ముడి సరుకుల వ్యయాలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పెరిగిన ముడి సరుకుల వ్యయాలను పాక్షికంగా భర్తీ చేసేందుకు ధరలను పెంచినట్లు కంపెనీ వెల్లడించింది. పెట్రోల్ డీజిల్ వాహనాలపై సగటున 0.5 శాతం వరకు ధరలు పెరగనున్నాయి. ఇప్పటికే కమర్షియల్ వాహనాలపై 1.5 శాతం పెంపును ప్రకటించిన టాటా మోటార్స్, ఇప్పుడు కార్ల ధరలను కూడా పెంచడం సామాన్యుడికి భారంగా మారనుంది. కేవలం టాటా మోటార్స్ మాత్రమే కాకుండా, దేశీయ ఆటోమొబైల్ రంగం మొత్తం ధరల పెంపు దిశగా అడుగులు వేస్తోందని సంకేతాలు వస్తోన్నాయి. జర్మన్ లగ్జరీ కార్ల సంస్థ ఆడి ఇప్పటికే ఏప్రిల్ నుంచి 2 శాతం పెంపును ప్రకటించగా, దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ కూడా ధరల సవరణపై సమీక్ష నిర్వహిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో లోహాల ధరలు పెరగడం, రూపాయి విలువ పతనం వంటి అంశాలు వాహన తయారీ వ్యయాలను పెంచుతున్నాయని, దీనివల్ల రాబోయే రోజుల్లో మరిన్ని కంపెనీలు ధరలను పెంచే అవకాశం ఉందని ఆటోమొబైల్ పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు.

# ఐఫోన్ యూజర్లకు కొత్త టెన్షన్.. కోట్లాది మందికి పొంచి ఉన్న ముప్పు



ఐఫోన్ వినియోగదారులను వణికించే మరో ప్రమాదకరమైన స్పైవేర్ వెలుగులోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో ఉన్న ఐఫోన్లను లక్ష్యంగా చేసుకుని 'డార్క్ స్వార్డ్' అనే అత్యంత శక్తివంతమైన స్పైవేర్ దాడి చేస్తోందని భద్రతా పరిశోధకులు హెచ్చరించారు. గూగుల్, లుకౌట్, ఐ-వెరిఫై సంస్థలు సంయుక్తంగా విడుదల చేసిన నివేదిక ప్రకారం.. ఈ మాల్వేర్ ఇన్ఫెక్ట్ అయిన వెబ్‌సైట్ల ద్వారా వేగంగా వ్యాపిస్తోందని ఔఱఉ పేర్కొంది. దీని సాయంతో హ్యాకర్లు వినియోగదారుల ఫోన్ల నుండి అత్యంత సున్నితమైన వ్యక్తిగత డేటాను దొంగిలిస్తున్నట్లు నిపుణులు గుర్తించారు.సౌదీ అరేబియా, టర్కీ, మలేషియా, ఉక్రెయిన్ వంటి దేశాల్లోని ప్రముఖ వ్యక్తులే లక్ష్యంగా ఈ దాడులు జరుగుతున్నాయని గూగుల్ వెల్లడించింది. ముఖ్యంగా ఉక్రెయిన్‌కు చెందిన వార్తా వెబ్‌సైట్లు మరియు ప్రభుత్వ సంస్థల సైట్లలో ఈ మాల్వేర్‌ను నిక్షిప్తం చేసినట్లు సమాచారం. ఆ సైట్లను సందర్శించిన వారి ఫోన్ల నుండి సమాచారాన్ని సేకరించేందుకు హ్యాకర్లు దీనిని వాడుతున్నారు. ఈ స్పైవేర్ వెనుక కొన్ని వాణిజ్య సంస్థలతో పాటు, ప్రభుత్వ మద్దతు ఉన్న హ్యాకర్ల హస్తం కూడా ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఇటీవలే వెలుగులోకి వచ్చిన కొరునా అనే మరో స్పైవేర్‌తో కలిసి ఈ 'డార్క్ స్వార్డ్' పనిచేస్తోంది. ఈ రెండు హ్యాకింగ్ టూల్స్ కలిస్తే క్రిప్టోకరెన్సీ వాలెట్లను ఖాళీ చేయడంతో పాటు, ఫోన్‌లోని పూర్తి వ్యక్తిగత సమాచారాన్ని హ్యాకర్ల చేతుల్లో పెట్టగలవని పరిశోధకులు చెబుతున్నారు. అయితే.. ఈ మాల్వేర్ తాజా ఐఓఎస్ వెర్షన్లపై ప్రభావం చూపనప్పటికీ, ఐఓఎస్ 18 (తిూా 18) వెర్షన్ వాడుతున్న ఫోన్లపై సమర్థవంతంగా పనిచేస్తోంది. ప్రస్తుతానికి మార్కెట్లో దాదాపు పావు వంతు ఐఫోన్లు పాత ఓఎస్ వెర్షన్లపైనే నడుస్తుండటంతో ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉంది. గతంలో కూడా ఆపిల్ పరికరాల్లో ఇలాంటి భద్రతా లోపాలు తలెత్తాయి. గత ఏడాది మే నెలలో ఎయిర్ ప్లే ఫీచర్‌లోని లోపాన్ని ఉపయోగించుకుని ఒకే వైఫై నెట్‌వర్క్‌లో ఉన్న డివైజ్‌లను హ్యాక్ చేసే అవకాశం ఉందని గుర్తించారు. అలాగే ఈ ఏడాది ఫిబ్రవరిలో కూడా అత్యంత అధునాతన దాడుల ద్వారా లాక్ చేసిన ఐఫోన్లలో 'యూఎస్‌బీ రెస్ట్రిక్టెడ్ మోడ్'ను నిలిపివేసే ప్రయత్నం జరిగిందని ఆపిల్ స్వయంగా వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఐఫోన్ వినియోగదారులు తమ ఫోన్లను వెంటనే లేటెస్ట్ సాఫ్ట్‌వేర్ వెర్షన్‌కు అప్‌డేట్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## టెలికాం రంగంలో కీలక పరిణామం.. వొడాఫోన్ ఐడియాలో కలవనున్న బిఎస్ఎన్ఎల్!




ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నెట్‌వర్క్ పరిధిని మరింత విస్తరించుకోవాలనే లక్ష్యంతో వోడాఫోన్ ఐడియా ప్రభుత్వ రంగ సంస్థ ఖాఔఒ చేతులు కలుపబోతోంది. ఈ రెండు సంస్థలు తమ వద్ద ఉన్న టెలికాం టవర్లు, ఆప్టికల్ ఫైబర్ స్పెక్ట్రమ్ వంటి వనరులను ఒకరికొకరు పంచుకోవడంపై చర్చలు ప్రారంభించాయి. మౌలిక సదుపాయాలను పంచుకోవడం వల్ల నెట్‌వర్క్ నిర్వహణ వ్యయం గణనీయంగా తగ్గుతుందని, ఇది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రెండు సంస్థలకు ఎంతో ఊరటనిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఖాఔఒ నెట్‌వర్క్ బలంగా ఉండగా.. పట్టణ ప్రాంతాల్లో వొడాఫోన్ ఐడియా మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయి. ఈ ఒప్పందం కుదిరితే రెండు సంస్థల వినియోగదారులకు మెరుగైన సిగ్నల్, డేటా సేవలు అందుతాయి. జియో, ఎయిర్‌టెల్ వంటి దిగ్గజ సంస్థలతో పోటీ పడటానికి ఈ సహకారం అత్యంత కీలకం కానుంది. అయితే, ఈ ఒప్పందంపై తుది నిర్ణయం పూర్తిగా వాణిజ్యపరమైన అంశాలపై ఆధారపడి ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వోడాఫోన్ ఐడియా సుమారు 20.5 కోట్ల మేర వినియోగదారులను కలిగి ఉంది. దేశంలో అతిపెద్ద ప్రైవేట్ టెలికాం ఆపరేటర్‌గా కొనసాగుతోంది. ఇందులో యాక్టివ్ కస్టమర్లు 19.3 కోట్లుగా ఉంగా.. మార్కెట్ వాటా 17.5 శాతం నుంచి 18 శాతం ఉంది. గత కొన్ని ఏళ్లుగా జియో, ఎయిర్‌టెల్ నుంచి ఎదురవుతున్న తీవ్ర పోటీ వల్ల వోడాఫోన్ ఐడియా ప్రతి నెలా సగటున 10 లక్షల నుంచి 20 లక్షల వరకు వినియోగదారు లను కోల్పోతూ వస్తోంది. వోడాఫోన్ ఐడియా వినియోగదారులలో మెజారిటీ భాగం ఇంకా 4జీ నెట్‌వర్క్‌లోనే ఉన్నారు. ఇటీవల నిధుల సేకరణ తర్వాత 5ఉ సేవలను విస్తరించడం ద్వారా వినియోగదారులను నిలుపుకోవాలని సంస్థ ప్రయత్నిస్తోంది. ఇక ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఖాఔఒకు సుమారు 9.5 కోట్లు మంది వినియోగదారులు ఉండగా, మార్కెట్ వాటా 8 శాతం నుంచి 8.5 శాతంగా ఉంది. వైర్డ్ బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లు 40 లక్షలకు పైగా ఉండటం విశేషం.

# 'వస్తారు కోట్లు పట్టుకెళ్తారు.. ప్రయోజనమెవరికీ'!



ఐపీఎల్ 2026 సీజన్ మరో వారం రోజుల్లో మొదలుకానుంది. కానీ ఐపీఎల్‌లో ఈసారి ఆటగాళ్ల గాయాల సమస్యలు పెరిగిపోయాయి. ముఖ్యంగా వేలంలో కోట్ల ధర పలికిన విదేశీ ఆటగాళ్ల గాయాలు, వ్యక్తిగత కారణాలతో లీగ్ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానుండడం ఆయా ఫ్రాంచైజీలపై ప్రభావం చూపనుంది. ఇప్పటికే సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్ వెన్ను గాయం నుంచి కోలుకోకపోవడంతో సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు కమిన్స్ అందుబాటులో ఉండడం లేదు. దీంతో అతడి స్థానంలో ఇషాన్ కిషన్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తూ ఎస్ఆర్‌హెచ్ నిర్ణయం తీసుకుంది. మరోవైపు డిఫెండింగ్ చాంపియన్ రాయల్‌చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) స్టార్ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ కూడా గాయంతో దూరమయ్యాడు. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్‌కు గాయాల బెడద తగిలింది. ఆ జట్టు స్టార్ మిచెల్ స్టార్క్ గాయంతో సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా క్రికెట్ ఆస్ట్రేలియాపై విమర్శలు చేశాడు. 'మిచెల్ స్టార్క్ సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడం లేదని తెలిసింది. ఇప్పటికే జోష్ హాజిల్‌వుడ్, పాట్ కమిన్స్‌లు దూరమయ్యారు. తాజాగా స్టార్క్ గాయంతో బాధపడుతున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) పేర్కొంది. కానీ నిజానికి అతను ఫిట్‌గా ఉన్నప్పటికీ సీఏ మాత్రం ఏవో సాకులు చెప్పి అతన్ని ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడకుండా చూస్తుంది. స్టార్క్ టీ20 క్రికెట్‌కు ఎప్పుడో వీడ్కోలు పలికాడు. మరి రెండు నెలలుగా స్టార్క్ విషయంలో క్రికెట్ ఆస్ట్రేలియా ఏం చేసినట్లు? అంతేకాదు స్టార్క్ యాషెస్ సిరీస్ తర్వాత మళ్లీ మ్యాచ్‌లు ఆడలేదు. అయితే భారత్‌తో ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ నేపథ్యంలో మొదట విశ్రాంతి తీసుకోమని పేర్కొన్న సీఏ ఆ తర్వాత మాట మార్చి ఐపీఎల్‌కు అందుబాటులో ఉంటాడని తెలిపింది. కానీ ఇప్పుడెందుకు ఇలా ప్రవర్తిస్తుందో అర్థం కావడం లేదు. ఇక న్యూజిలాండ్ బౌలర్ లోకీ ఫెర్గూసన్ విషయం నన్ను మరింత ఆశ్చర్యపరుస్తోంది. గాయం లేనప్పటికీ కుటుంబంతో కొంత సమయం గడిపేందుకు ఫెర్గూసన్ ఐపీఎల్‌లో తొలి ఏడు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడం లేదని తెలిసింది. ఇది దారుణమైన అంశం. ప్రస్తుతం ఫెర్గూసన్ సౌతాఫ్రికాతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతున్నాడు. అది ముగియగానే తన కుటుంబంతో గడిపేందుకు న్యూజిలాండ్ వెళ్లనున్నాడు. అది అతని వ్యక్తిగత విషయం కావొచ్చు, కానీ ఐపీఎల్‌లో ఒక జట్టుకు ఆడుతూ ఏడు మ్యాచ్‌ల తర్వాత జట్టులో చేరి రూ.కోటి తీసుకొని వెళ్లిపోతాడు. కానీ దీనివల్ల ఎవరికీ ప్రయోజనం? ప్రతీ ఐపీఎల్‌లో ఇది సర్వసాధారణంగా కనిపిస్తూనే ఉంది.' అని వెల్లడించాడు.

## రాములోరి సన్నిధిలో లక్నో క్రికెటర్లు.. అన్ని విజయాలే సిద్ధించాలని పూజలు..!



ఐపీఎల్‌కు కౌంట్‌డౌన్ మొదలవ్వడంతో ఇప్పటికే పలు ఫ్రాంచైజీల ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడ్చుతున్నారు. ఆర్సీబీ, చెన్నై సూపర్ కింగ్స్ క్రికెటర్లు ప్రాక్టీస్ ముమ్మరం చేయగా.. లక్నో సూపర్ జెయింట్స్ సైతం మైదానంలోకి దిగనుంది. పంతొమ్మిదో సీజన్‌లో కొత్త జెర్సీతో ఆడనున్న లక్నో జట్టు.. టోర్నీ సన్నద్ధతకు ముందు అయోధ్యలోని రామజన్మ భూమిని దర్శించుకుంది. శనివారం కెప్టెన్ రిషభ్ పంత్ ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గొయెంకా సహా క్రికెటర్లు రాములోరి దీవెనలు తీసుకున్నారు. పంతొమ్మిదో సీజన్‌ను గొప్పగా ఆరంభించాలనే ఉద్దేశంతో లక్నో సూపర్ జెయింట్స్ ఆటగాళు రాముడి ఆలయాన్ని సందర్శించారు. దేవుడి ఆశీస్సులతో టోర్నీలో ఇరగదీసేందుకు సిద్ధమవుతున్నారు. శనివారం తమ టీమ్ అయోధ్య రాముడిని దర్శించుకున్న ఫోటోలను లక్నో ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో పంచుకుంది. 'రాముడికి ప్రార్థనలు చేయడం కొత్తమే కాదు. ఐపీఎల్ కొత్త సీజన్ ప్రారంభం కాబోతున్న వేళ.. మా జట్టు ఆటగాళ్లందరు ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆ రాముడి ఆశీర్వాదం ఉంటే అన్నీ అనుకూలంగా జరుగుతాయి' అని సంజీవ్ గొయెంకా ఏఎన్ఐతో తెలిపాడు. ఐపీఎల్‌లో మూడుసార్లు ప్లే ఆఫ్స్ వరకూ పరిమితమైన లక్నో సూపర్ జెయింట్స్ గత సీజన్‌లో తీవ్రంగా నిరాశపరిచింది. రిషభ్ పంత్ కెప్టెన్సీలో ఆరే విజయాలతో నాకౌట్‌కు ముందే నిష్క్రమించింది. అయితే.. ఈసారి కొత్త జెర్సీతో ఆడనున్న లక్నో మైదానంలో చెలరేగిపోవాలనుకుంటోంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఏప్రిల్ 11న మ్యాచ్‌తో లక్నో టోర్నీలో అడుగు పెట్టనుంది.

## స్పోర్ట్స్

### ఐర్లాండ్‌తో రెండు టీ20లు.. షెడ్యూల్ రిలీజ్ చేసిన బీసీసీఐ



**ముంబై:** టీ20 వరల్డ్ చాంపియన్స్ టీమిండియా.. జూన్‌లో ఐర్లాండ్‌తో రెండు మ్యాచ్‌లు ఆడనున్నది. దీనిపై ఇవాళ బీసీసీఐ ప్రకటన రిలీజ్ చేసింది. జూన్ 26, 28 తేదీల్లో ఆ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. ఆ రెండు మ్యాచ్‌లు బెల్‌ఫాస్ట్ వేదికగా జరగనున్నాయి. 2007 తర్వాత మళ్లీ బెల్‌ఫాస్ట్ మైదానంలో ఇండియన్ జట్టు టీ20 మ్యాచ్ ఆడనున్నది. టీమిండియా సీనియర్ జట్టు జూన్‌లో ఐర్లాండ్‌కు వెళ్లనున్నట్లు బీసీసీఐ తన ప్రకటనలో వెల్లడించింది. అయితే ఇప్పటి వరకు గత ఎనిమిదేళ్లలో మూడు సార్లు ఐర్లాండ్‌లో భారత్ పర్యటించింది. 2018, 2022, 2023 సంవత్సరాల్లో ఐర్లాండ్ టూరుకు ఇండియా వెళ్లింది. కానీ బెల్‌ఫాస్ట్‌లో 2007 తర్వాత ఆడడడం ఇదే మొదటిసారి అవుతుందని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. భారత్ టూరు గురించి రెండు రోజుల క్రితమే ఐర్లాండ్ డైరెక్టర్ గ్రాహమ్ వెస్ట్ కన్ఫర్మేషన్ ఇచ్చారు. జూన్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో ఓ టెస్టు మ్యాచ్, మూడు వన్డేలు ఆడిన తర్వాత భారత జట్టు ఐర్లాండ్ వెళ్తుంది. ఆఫ్ఘన్‌తో సిరీస్ జూన్ 20 నాటికి ముగుస్తుంది. ఇక ఇంగ్లండ్ పర్యటన కన్నా ముందే ఐర్లాండ్‌లో రెండు టీ20 మ్యాచ్‌లను ఇండియా ఆడనున్నది. జూలై ఒకటి నుంచి 19 వరకు ఇంగ్లండ్‌తో 5 టీ20లు, మూడు వన్డేలు ఇండియా ఆడనున్న విషయం తెలిసిందే.

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ **RNI** :TEL TEL / 2023/ 84132